# పేదోళ్లకో న్యాయం పెద్దోళ్లకో న్యాయం

- హైడ్రాపైన కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- అక్రమాలకు పర్మిషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే
- ఇప్పుడు కూల్చివేతలు ప్రారంభించింది కాంగ్రెస్సే
- పేదల ఇళ్లను కూల్చేస్తామంటే బీఆర్ఎస్ ఊరుకోదు



**హైదరాబాద్, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి-** పేదళ్ల గూడు కూల్చుతున్నారంటూ రేవంత్ రెడ్డి పై మండిపడ్డ కేటీఆర్ హైడ్రా పేరుతో పేదవాళ్ల బతుకులను రోడ్డుపై వేస్తున్నారు. గరీబోళ్లకు ఒక న్యాయం. సీఎం అన్న తిరుపతి రెడ్డికి ఒక న్యాయమా? దమ్ముంటే పర్మిషన్ ఇచ్చిన వాళ్లపై చర్యలు తీసుకో. హైదరాబాద్‌లో అక్రమంగా పర్మిషన్ ఇచ్చిందే మీ కాంగ్రెస్ కాదా? పేదవాళ్ల ఇళ్లను కూల్చేస్తామంటే బీఆర్ఎస్ ఊరుకోదు. వారికి అండగా ఉంటుంది, రేవంత్ రెడ్డి కుటుంబం రాష్ట్రాన్ని పంచుకొని స్వైర విహారం చేస్తూ దోచుకుంటున్నారు. మాదాపూర్‌లో తిరుపతి రెడ్డి కమీషన్ల దుకాణం తెరిచిండని శేరిలింగంపల్లి ఎమ్మెల్యేనే చెప్పిండు, శేరిలింగంపల్లిలో ఉప ఎన్నిక ఖాయం. బీఆర్ఎస్ గెలుపు పక్కా. తెలంగాణ లో భవన్‌లో శేరిలింగంపల్లి పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్, హైదరాబాద్ లో మనం భారీ మెజార్టీలతో క్లీన్ స్వీప్ చేసినం. హైదరాబాద్ లో కాంగ్రెస్ కు ఓటు వేయలేదని ప్రజలపై పగ బట్టిండు. ఆటో డ్రైవర్లు, బస్తీ వాసులు, పేదలపై సీఎం పగ బట్టిండు. సీఎం అన్నకు ఒక న్యాయం, గరీబోళ్లకు ఒక న్యాయమా? తిరుపతి రెడ్డిని ముట్టాలంటే ఆయనకు అన్ని భద్రతలు కల్పించారు. బీఆర్ఎసోళ్లు అడుగుతున్నారంటూ ఒక నోటీసు డ్రామా చేసి స్టే తెచ్చుకునేటట్టు చేశారు. కానీ గరీబోళ్లు పుస్తకాలు, సామాన్లు తీసుకుంటామంటే కూడా వారికి సమయం ఇవ్వటం లేదు. బిల్డింగ్ లు నిర్ధాక్షణ్యంగా కూల్చేస్తారు. పేదవాన్ని నిర్ధాక్షణ్యంగా రోడ్డున పడేస్తున్నారు. మనం కన్ స్ట్రక్షన్ చేశాం. ఈయన మాత్రం డిస్ట్రక్షన్ చేస్తుండు. మనం డబుల్ బెడ్ రూమ్ లు, ఫ్లై ఓవర్లు, ఎస్టీపీలు కట్టినం. ఈ ముఖ్యమంత్రి మాత్రం 9 నెలల్లో బెదిరింపులు, కూలగొట్టుడు, బ్లాక్ మెయిలు చేస్తున్నాడు. నాగార్జున కు సంబంధించిన నిర్మాణాన్ని కూల్చేశారు మంచిదే. కానీ పర్మిషన్ ఇచ్చిందెవడు.ఎవ్వడు పర్మిషన్ ఇచ్చిండు వాళ్లపై చర్యలు తీసుకో దమ్ముంటే పర్మిషన్ ఇచ్చిందే కాంగ్రెస్సే. మనం ఆక్రమణలను ప్రోత్సహించామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అసలు పర్మిషన్లు ఇచ్చినోళ్లను బయటకు తీయండి. అవన్నీ మీ కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన పర్మిషన్లే. నాగార్జునకు నోటీసులు ఇస్తే వాళ్లు కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. పట్నం మహేందర్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మీ ఎమ్మెల్యేలు, ఎంపీల ఇళ్లు దమ్ముంటే కూలగొట్టు. పేదవాళ్ల కు ఎవరు అండగా లేరని వారిపై దౌర్జన్యం చేస్తారా? పేదవాళ్లే దిక్కులేక ఎక్కడైనా నాలాలపై ఇళ్లు కట్టుకుంటారు. మ్యానవత్వం ఉన్న ప్రభుత్వమైతే వాళ్లకు నోటీసులు ఇవ్వలే. లేదంటే వాళ్లకు వేరే ఇళ్లు ఇవ్వాలే. నీకు నీతి ఏమైనా ఉందా? మేము కట్టిన 40 వేల డబుల్ బెడ్ రూమ్ లు ఉన్నాయి. నీకు చిత్తశుద్ధి ఉంటే ఆ ఇళ్లను పేదవాళ్లకు ముందు ఇవ్వు. హైడ్రా కు చుట్టం లేకపోతే అనుముల తిరుపతి రెడ్డిని ఎందుకు వదిలిపెడుతున్నారు. పేదలకు అండగా ఉండేందుకు త్వరలోనే హైదరాబాద్ ఎమ్మెల్యేలతో మీటింగ్ పెడతాం వాళ్లకు అండగా ఉంటే కార్యక్రమాలను కేసీఆర్ పర్మిషన్ తో చేపడతాం. మా కన్నా ఎక్కువ పనులు చేసి ప్రజలకు మంచి చెయ్యి. లేదంటే మేము ఊరుకోం. ప్రతిపక్షంలో ఉన్న సరే శేరిలింగంపల్లి కార్యకర్తల్లో ఎంతో కసి కనిపిస్తోంది. శేరిలింగంపల్లిలో బరాబర్ ఉప ఎన్నిక వస్తది. వాళ్లకు బుద్ధి చెప్పాల్సిన అవసరముంది. ఏ తక్కువ చేసింది పార్టీ. ఎందుకు పార్టీ మారివన్. శ్రీధర్ బాబు అతి తెలివితో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకున్నారు అంటున్నారు. మరి శేరిలింగంపల్లి ఎమ్మెల్యేకు కండువా కప్పిన సన్నాసి, దౌర్భాగ్యుడు, వెధవ ఎవరో శ్రీధర్ బాబు చెప్పాలి. మనం మనోడు కాదంటున్నాం. వాళ్లు మనోడు కాదంటాడు. వాళ్ల బతుకు ఎటు కాకుండా పోయింది. ఇంటింటికి వెళ్లి నువ్వే చేర్చుకున్నవ్ కదా ముఖ్యమంత్రి ఇప్పుడు వాళ్ల బతుకు జూబ్లీ బస్టాండ్ అయ్యింది. మొన్నటి హైకోర్టు తీర్పుతో వాళ్ల గుండెల్లో వణుకు మొదలైంది. అందుకే నీతి బహ్యామైన పనులు చేస్తున్నారు. దమ్ము, ధైర్యం ఉంటే మేము ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని చెప్పుమంచి పనులు చేస్తే ఉప ఎన్నికలు పెట్టి గెలువు నువ్వు చేస్తున్నవి గలీజ్ పనులు. అటు ప్రజలు%ౌ%మీ ఢిల్లీ పెద్దలు కూడా చూస్తున్నారు. ఎన్ని హామీలు ఇచ్చారో ఒక్కసారి గుర్తు చేసుకోండి. అవ్వ, తాతలకు నాలుగు వేలు ఫించన్ అన్నారు. ఉన్న రెండు వేలు కూడా దిక్కులేవు. ఆ రకంగా పెద్ద మనుషులను మోసం చేసిండు. గెలిచిన మరుసటి రోజే 2 లక్షల రుణమాఫీ చేస్తా అన్నాడు. 49 వేల కోట్ల రుణమాఫీ ని 12 వేల కోట్లతో సరిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రైతులు తమకు రుణమాఫీ కాలేదంటూ పొల్లాల్లో సెల్ఫీలతో నిరసన చెబుతున్నారు. రైతు భరోసా అన్నాడు. కానీ అసలు సీఎం కుర్చీకే భరోసా లేని పరిస్థితి. ఖమ్మం బాంబా, నల్గొండ బాంబా అర్థం కాక భయంతో ఉన్నాడు. ఆడపిల్లలకు తులం బంగారం అన్నావ్. మీ ప్రభుత్వం వచ్చాక పెళ్లిళ్లు చేసుకున్న ఆడపిల్లలందరికీ బంగారం ఇవ్వలే. యువకులకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నట్లుగా ఒకే అబద్దాన్ని వందల సార్లు చెప్పి యువతను నమ్మించిండు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ కు తీసుకొచ్చి ఏటా 2 లక్షల ఉద్యోగాలంటూ నమ్మబలికారు. కానీ మనం ఇచ్చిన ఉద్యోగాలను తామే ఇచ్చామంటూ నోటికి వచ్చినట్లు సంఖ్య చెబుతుండు. నోటిఫికేషన్ ఎప్పుడు ఇచ్చావంటే కేసీఆర్ ను తిడుతూ దబాయించి బెదిరిస్తున్నాడు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారంట. సచివాలయం, అంబేద్కర్ విగ్రహాం, కమాండ్ కంట్రోల్ సెంటర్, ఫ్లై ఓవర్లు ఎక్కడ చూసిన కేసీఆర్ ఆనవాళ్లే కనిపిస్తాయి. తెలంగాణ ఉన్నన్ని రోజులు కేసీఆర్ కనిపిస్తూనే ఉంటాడు చిట్టి నాయుడు. అయ్యప్ప సోసైటీలో తిరుపతి రెడ్డి ట్యాక్స్ వసూలు చేస్తున్నారు అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యేనే చెప్పాడు. తిరుపతి రెడ్డి ఆఫీస్ కు వెళితే కమిషన్లు, సెటిల్ మెంట్ల దందా నడిపిస్తున్నారని మీ ఎమ్మెల్యేనే చెప్పారు. చిట్టి నాయుడు అన్నదమ్ముళ్లు ఏడుగురు మొత్తం తెలంగాణను పంచుకున్నారు. చిట్టి నాయుడు కు సంబంధించిన వాళ్లంతా తెలంగాణలో స్వైర విహారం చేస్తూ దోచుకుంటున్నారు. ముఖ్యమంత్రి బంధువులు, సీఎం చేస్తున్న దౌర్జన్యాలతో తెలంగాణలో రియల్ ఎస్టేట్ ఢమాల్ అన్నది. ఇప్పటి వరకు ఈ సీఎం ఢిల్లీకి 23 సార్లు పోయిండు. రాష్ట్రంలో మాత్రం ఒక్క కొత్త పథకం కూడా పెట్టలేదు. వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తా అని చెప్పాడు కదా? మరీ ఒక్కటైనా చేసిండా? శేరిలింగంపల్లి కార్యకర్తలు బాధపడాల్సిన అవసరం లేదు. శేరిలింగంపల్లిలో ఉప ఎన్నిక వస్తది. మీ దాంట్లోంచే కొత్తగా ఒక ఎమ్మెల్యే వస్తాడు. మీకు ఏ బాధ వచ్చిన సరే ఒక్క ఫోన్ కాల్ వస్తాం. కొత్తగా కమిటీలు వేసుకుందాం. పార్టీ మారిన వాళ్లు బాధపడుతూ మళ్లీ వస్తామని చెబుతున్నారు. కేసీఆర్ యాదికి వస్తున్నాడు అని ఒక ముస్లిం సోదరుడు మాట్లాడుతున్నాడన్నారు.


నవభూమి హైదరాబాద్
25 సెప్టెంబర్,2024 బుధవారం పేజీలు:12
www.epaper.navabhoomi.in




# త్వరలోనే శేరిలింగంపల్లికి ఉప ఎన్నిక

- మీ ఎమ్మెల్యే గాంధీ మొన్ననే జంప్ కొట్టిండు
- గాంధీని మనం మనోడు కాదంటున్నం..
- గాంధీని వాళ్లూ మావోడు కాదంటున్నరు..
- ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్ అయింది
- తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసిన కేటీఆర్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** శేరిలింగంపల్లి అసెంబ్లీకి త్వరలోనే ఉప ఎన్నిక రాబోతుందని సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు, మంత్రి శ్రీధర్ బాబులపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు, భారతీ నగర్ కార్పొరేటర్ వి.సింధు ఆదర్శ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ కొన్ని కథలు చెప్పి, మరి కొన్ని వ్యంగ్యాస్త్రాలు విసిరి, తీవ్ర ఆరోపణలు చేసి కార్యకర్తల్లో జోష్ నింపే ప్రయత్నం చేశారు. మీ ఎమ్మెల్యే గాంధీ మొన్ననే జంప్ కొట్టిండు.. త్వరలోనే ఉప ఎన్నిక వస్తుంది.. అందరూ సిద్ధంగా ఉండి మడతపెట్టి కొట్టాలె.. అంటూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. మీ ఎమ్మెల్యే గాంధీని మనం మనోడు కాదంటున్నం, వాళ్లూ మావోడు కాదంటున్నరు, చివరికి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్ అయింది అంటూ ఎద్దేవా చేశారు. హైకోర్టు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు భయం పట్టుకుందని, ఉప ఎన్నికలు వస్తాయని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మీ ఎమ్మెల్యే పోవచ్చు కొంతమంది కార్పొరేటర్లు కూడా పోవచ్చు కానీ ఈ సమావేశంలో ఉన్న వాళ్లకే ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని, రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో పది మంది కార్పొరేటర్ టికెట్లు కూడా ఇక్కడికి వచ్చిన కార్యకర్తలకే ఇస్తామని కేటీఆర్ వారిలో ఆశలు రేపాడు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో కొత్త కమిటీలు వేసుకుందాం, డివిజన్ల వారీగా కమిటీలు వేసుకుందాం, పార్టీని నిలబెట్టుకుందాం అంటూ కేటీఆర్ భరోసా ఇచ్చాడు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబ, మాధవరం రంగారావు, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు ఎస్.పురుషోత్తం యాదవ్, వాలా హరీష్ రావు, మిద్దెల మల్లారెడ్డి, మారబోయిన రవి యాదవ్, రవీందర్ యాదవ్, గుర్ల తిరుమలేష్, జమీర్, జనార్ధన్, గోపరాజు శ్రీనివాస్, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్‌లో సిసి రోడ్ల నిర్మాణానికి రూ.22లక్షలు స్పెషల్ ఫండ్





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24:( నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని చింతల్ డివిజన్ లోని భగత్ సింగ్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 28 లక్షలు మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పండరి రావు, బల్ రెడ్డి, నాగా రాజు, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, శివ మహిళ నాయకురాలు అంజలి యాదవ్, రజిని తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్ కార్యాలయంలో కలిసి మెమోరెండం అందజేత




**హైదరాబాద్, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర అభివృద్ధి సంస్థ సంఘం, తెలంగాణ మత్స్య కారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ , మెట్టు సాయికుమార్ ఆధ్వర్యం లో తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ ని బీసీ కమిషన్ కార్యాలయం లో కలిసి మెమోరెండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గంగ పుత్రులకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తగిన ప్రాధాన్యం కలిగించాలని బీసీలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలను అందరికి తెలిసేలా వెబ్ సైటులో పొందుపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ .సుదర్శన్ రావు , సలహా దారులు, సురేశ్ ఆనంద్, అధ్యక్షులు , శ్రీ అంబటి యాదగిరి , జనరల్ సెక్రెటరీ, శ్రీ గాలి సత్యనారాయణ ఇతర గంగపుత్ర సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

# పి మహేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు







**హైదరాబాద్, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి-** రాష్ట్ర మాజీ మంత్రి , ఎమ్మెల్సీ పి. మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు పి మహేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు సాల్వలతో సన్మానించారు

## బాచుపల్లి నుండి మల్లంపేట్ ఓఆర్ఆర్ జంక్షన్ వరకు

# 100 ఫీట్ల రోడ్డును ఏర్పాటు చేయాలి

- హెచ్ఎండిఏ, ఎన్ఏంసి కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన మల్లంపేట బిజెపి నాయకులు ఎంబరి ఆంజనేయులు



**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 24( నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్ నుంచి రెడ్డీస్ ల్యాబ్ ప్రణీత్ అంటీల బాచుపల్లి వరకు మాస్టర్ ప్లాన్ రోడ్డు ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు విపరీతమైన ట్రాఫిక్ రద్దీ నెలకొందని రోడ్డు స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని 100 ఫీట్ల రోడ్డుని వెంటనే ఏర్పాటు చేయాలని మల్లంపేట నివాసి ఈ ఆంజనేయులు కోరారు. ఎన్ఎంసి కమిషనర్ సౌజన్య, హెచ్ఎండిఎ చీఫ్ ఇంజనీర్ పరం జ్యోతి, సీనియర్ ఇంజనీర్ యూసుఫ్ హుస్సేన్ లను కలిసిన ఆయన ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా శంభిపూర్ నుంచి మల్లంపేట బాచుపల్లి సర్కిల్ వరకు వచ్చే రోడ్డు చిన్నది కావడం వల్ల విపరీతమైన ట్రాఫిక్ రద్దీ పెరిగి గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ అవుతున్నదన్నారు.

హెచ్ఎండిఎ మాస్టర్ ప్లాన్ లో చూపించిన విధంగా డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ బాచుపల్లి ప్రణీత్ అంటీల మీదుగా కత్వచెరువు ఔటర్ రింగ్ రోడ్డు వరకు 100 ఫీట్ల రోడ్డు మాస్టర్ ప్లాన్ లో ఉందన్నారు.అదేవిధంగా మల్లంపేట, బాచుపల్లి విలేజ్ రెవెన్యూ ప్రకారం ఓల్డ్ హైదరాబాద్ బాట రోడ్డు కలదన్నారు. కానీ ప్రస్తుతం బాచుపల్లి రెడ్డి ల్యాబ్స్ నుంచి మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు వరకు రోడ్డు ఏర్పాటు చేయడానికి ముఖ్యంగా ప్రణీత అంటీల వారు గోడ నిర్మించడంతో రోడ్డు ఏర్పాటుకు ఇబ్బందిగా ఉందన్నారు. మల్లంపేట వైపు కూడా కొంత నిర్మాణాలు, ప్లాట్లు వెంచర్లుగా వేశారని తెలిపారు. ప్రస్తుతం దుండిగల్ మండలం ఎక్కువ మొత్తంలో నిర్మాణాలు జరగడం వల్ల ఉద్యోగులంతా వ్యాపారస్తులు మాదాపూర్, కూకట్ పల్లి నిజాంపేట్ తదితర ప్రాంతాలకు వెళ్లడానికి మల్లంపేట రోడ్డు 40 అడుగులలోపు చిన్నది కావడం వల్ల రద్దీని తట్టుకోలేకపోతున్నామని అన్నారు. హెచ్ఎండిఎ మాస్టర్ ప్లాన్ ప్రకారం బాచుపల్లి రెడ్డీస్ ల్యాబ్ స్టేట్ హైవే రోడ్ నుంచి మల్లంపేట కత్వ చెరువు మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు 100 రోడ్డు మధ్యలో వచ్చిన నిర్మాణాలను తక్షణమే తొలగించి రోడ్డు ఏర్పాటు చేయవలిసిందిగా కోరారు.మల్లంపేట బాచుపల్లి విలేజ్ రెవెన్యూ ప్రకారం ఓల్డ్ హైదరాబాద్ రోడ్డును పునరిద్దరించాని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# పేద కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండానే

- మహా సభల కార్యదర్శుల ఎంపిక
- సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ,


పసుల అంజయ్య


స్వాతి


కామ్రేడ్ సత్యం


దేవదానం


కరుణాకర్


MD.జాకీరుహుస్సేన

**కుత్బుల్లాపూర్సి, సెప్టెంబర్ 24 ( నవభూమి ప్రతినిధి)** సిపిఎం కుత్బుల్లాపూర్ మండల శాకా మహాసభల సందర్భంగా సూరారం డివిజన్ షాపూర్ నగర్ పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా పార్టీ శాఖ మహాసభలు జరుగుతున్నాయని దాంట్లో భాగంగానే కుత్బుల్లాపూర్ మండల పరిధిలో ఉన్న శాఖ మహాసభలు జరిగాయని ఈ మహాసభల లో సంజయ్ గాంధీ నగర్ శాఖ కార్యదర్శిగా పసుల అంజయ్య షాపూర్ నగర్ శాఖ కార్యదర్శిగా స్వాతి అసంఘటిత రంగం శాఖ కార్యదర్శులుగా దేవదానం. కరుణాకర్ గాజులరామారం శాఖ కార్యదర్శిగా జాకీర్ హుస్సేన్. చింతల్ శాఖ కార్యదర్శిగా కామ్రేడ్ బి. సత్యం ల ను ఆయా శాఖ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కొత్తగా ఎన్నికైన శాఖ కార్యదర్శిలు తమ శాఖ పరిధిలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేయాలని పేదల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని గతంలో షాపూర్ నగర్ ప్రాంతంలో పార్టీ ఆధ్వర్యంలో రోడ్లు మంచినీటి పైపులైన్ల కోసం రిలే నిరాహార దీక్షలు చేసి సాధించుకోవడం జరిగిందని మండల పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధుల అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని రేషన్ కార్డులు వితంతు వికలాంగుల వృద్ధాప్య పెన్షన్లను పారదర్శకంగా ఇవ్వాలని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పేదలకు పంచాలని పేదల కార్మికుల ఉద్యోగుల హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులు లేనని రాజకీయ పార్టీలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టు లేనని రాష్ట్రంలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజల సమస్యలు గాలికొదిలేసి వ్యక్తిగత దూషణలకే ఎక్కువ సమయం ఇస్తున్నారని హైడ్రా పేరుతోటి పేదల ఇల్లు కూల్చడం తగదని పేదలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మైసయ్య రామారావు సంజీవరాజు నాగమణి జమున కృష్ణ అంబయ్య తదితరులు పాల్గొంటున్నారు.

# మతోన్మాద పాసిష్టు శక్తుల నుండి దేశాన్ని కాపాడుకుందాం

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** మతోన్మాద పాసిష్టు శక్తుల నుండి దేశాన్ని కాపాడుకుందాం అని బ్రాహ్మణీయ హిందూ పాసిష్టు కూలో న్మాద దాడులకు హత్య లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ ఎమ్మెల్యే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న కోరారు. జ్యోతిరావు బాపూ లే స్థాపించిన సత్య శోధక్ 152 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాల వారోత్సవం లో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని జ్యోతిరావు బాపూ లే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మండలం వెంకన్న మాట్లాడుతూ భారతదేశంలో నిచ్చెన మెట్ల లాగా ఉన్న కుల వ్యవస్థను వ్యతిరేకంగా సతీసహగమనం వ్యతిరేకంగా స్త్రీలకు విద్యను అందించాలని తన లక్ష్యంతో సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి చైతన్య పరచడం కోసం సత్య శోధక అనే సంస్థను ఏర్పాటు చేసి కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలను పూలే ముందుకు తీసుకొచ్చి అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నేడు మనదేశంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులం పేరుతో మతం పేరుతో ఎస్సీ ఎస్టీ మైనారిటీ బీసీల పై దాడులు హత్యలు వారికి అండగా ఉన్న రచయితలు విలేకరులు మేధావుల పై హత్యలు దాడులు తినే తిండి పై ఆంక్షలు ఇలాంటి అనేక సమస్యలపై ప్రశ్నించే వాళ్లను అర్బన్ నక్సల్స్ పేరుతో కేసులు పెట్టి జైల్లో నిర్బంధించడం లాంటి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూలే స్థాపించిన సత్య శోధక్ స్ఫూర్తితో హిందూ మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా కులోన్మాదా నికి వ్యతిరేకంగా కుల నిర్మూలనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న డివిజన్ నాయకులు సామ పాపయ్య తెలబోయిన లక్ష్మయ్య పర్వత కోటేష్ ఎండి జబ్బర్ పట్టణ నాయకులు తెలబోయిన కృష్ణ కుక్కమూడి యాకయ్య నూకల మురళి ఎండి కవిత కళ్యాణి అల్లి ఆకాంరం కందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# 7 రోడ్లకు సిఆర్ఐఎఫ్ పరిధిలో నిధులు మంజూరు





**హైదరాబాద్, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి–** కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని అధికార నివాసంలో కలిసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ నియోజకవర్గంలోని అత్యంత ముఖ్యమైన మూడు రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని కోరిన స్పీకర్ ప్రసాద్ కుమార్ అదేవిధంగా నియోజకవర్గంలోని 7 రోడ్లకు సి ఆర్ ఐ ఎఫ్ పరిధిలో నిధులను మంజూరు చేసి నిధులను విడుదల చేయాలని కోరిన సభాపతి ప్రసాద్ కుమార్ . చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, తెలంగాణ లెజిస్లేటివ్ సెక్రటరీ డా వి నరసింహా చార్యులు, స్పీకర్ ఓ ఎస్ డి పి. వెంకటేశం, నాయకులు మాణిక్ రెడ్డి లు సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి నితిన్ గడ్కరీ ని కలిసారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

## కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ రామకృష్ణ

**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కంటోన్మెంట్ బోర్డు నామినేటర్ సభ్యుడు జె.రామ కృష్ణ చెప్పారు మంగళవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని వార్డ్ 7 లో గల బంజారా నగర్ హౌసింగ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని, పరిసరాల శుభ్రత పాటించక పోతే అపరిశుభ్రం పెరిగి దోమలు, ఇతర కీటకాల వ్యాప్తితో రోగాలు ప్రబలి అనారోగ్యానికి గురవుతామని పేర్కొన్నారు. అందుకే అందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటుగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. అంతకు ముందు కాలనీలోని పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అన్వర్, సెక్రటరీ వైవి రావు, కంటోన్మెంట్ సానిటరీ అధికారి దేవేందర్. బిజెపి వార్డ్ 7 ప్రెసిడెంట్ ప్రశాంత్ , శ్రీధర్ రెడ్డి తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.





# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చొరవతో రోడ్డు పనులకు రూ.74 లక్షలు మంజూరు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24: (నవభూమి ప్రతినిధి)** గాజులరామారం 125 డివిజన్ లోని అంబెద్కర్ నగర్, చంద్రగిరి నగర్ బస్తీల్లో వాటర్ వర్క్స్ సిబ్బంది అండర్ డ్రైనేజి లైన్ వేయడంతో. అక్కడి మెయిన్ రోడ్ ను తవ్వి వదిలేశారు. దీనితో స్థానికులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండటంతో. ఈ విషయాన్ని ఆయా బస్తీల వాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. కూన శ్రీశైలం గౌడ్ ప్రజలు పడుతున్న ఇబ్బందులనుగుర్తించి..ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు , జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ప్రభుత్వం తరపున సిసి రోడ్ నిర్మాణానికి 74 లక్షలు మంజూరు చేసింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని, బస్తీలలో మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చొరవతో 74 లక్షలు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కాలనీ వాసులు కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. బస్తీల్లో మంజీరా నీరు సరిగా రావడం లేదని, ఫాగింగ్ సరిగా చేయడం లేదని, స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదని కాలనీ ప్రజలు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులకి ఫోన్ చేసి ఆయా సమస్యలు పరిష్కరించాలని



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు సతీష్, నవీన్, సంతోష్ యాదవ్, సంతోష్ గుప్తా, అమర్ నాథ్, శివరాజ్, శివ, వెంకటేష్, నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, లాల్ మహ్మద్, సుఖదేవ్ పలువురు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# రు.93 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

- ఎమ్మెల్యే వివేకానంద్
- రు.46 కోట్లతో చేపట్ట నున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం
- జంట సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమావేశం





**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 24:( నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో 93 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడంతో పాటు 46 కోట్లతో చేపట్టనున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

లిలింక్ రోడ్లతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం... నగరంలో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడంలో భాగంగా నియోజకవర్గంలో చేపడుతున్న లింక్ రోడ్ల నిర్మాణ పనులలో భాగంగా భూదేవి హిల్స్ నుంచి లెనిన్ నగర్ , సూరారం జంక్షన్ నుంచి మెట్కానిగూడ మీద ఉషా ముల్లపూడి చౌరస్తా వరకు, స్కందానగర్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ వరకు, ఫాక్స్ సాగర్ రోడ్డు, హెచ్ఆర్డిసిఎల్ తో సమన్వయం చేసుకుంటూ లింకు రోడ్డు పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. చెరువుల సుందరీకరణ.. చెరువుల సుందరీకరణలో భాగంగా పెద్ద చెరువు, పరికిచెరువు, ఫాక్స్ సాగర్, వెన్నెలగడ్డ చెరువులను అభివృద్ధి పరిచి హైదరాబాద్ నగరంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గన్ని పిక్నిక్ స్పాట్ లాగా తీర్చిదిద్దాలి. వైకుంఠ ధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్ది ఉద్యానవనంలా తీర్చిదిద్దాలి, వైకుంఠ ధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా, ఉద్యానవనంలా మాదిరి తీర్చిదిద్దాలి. వైకుంఠ ధామాల అభివృద్ధిలో భాగంగా కళావతి నగర్, భగత్ సింగ్ నగర్, పద్మా నగర్ ఫేజ్ –2, అంబేద్కర్ నగర్, దేవేందర్ నగర్, చంద్రగిరి నగర్ ముస్లిం గ్రేవ్ యార్డ్, అయోధ్య నగర్ వైకుంఠ దామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ లుగా తీర్చిదిద్దడంతో పాటు నియోజకవర్గంలోని ప్రతిస్మశాన వాటికను అభివృద్ధి కై వ్యయ ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులు చేపట్టాలి.

**వరద నీటి కాలువల నిర్మాణం చేపట్టాలి..**

వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవకుండా, నాలాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువల నిర్మాణం చేపట్టాలి.

లిక్రీడా మైదానాలను అందుబాటులో ఉంచాలి.:యువతను ప్రోత్సహించాలి. యువత విద్యకే పరిమితం కాకుండా శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడాలు ఎంతగానో ఉపయోగపడతాయి. క్రీడాభివృద్ధిలో భాగంగా గాజులరామారం, ఎస్.ఆర్.నాయక్ నగర్, గోదావరి హోమ్స్ (బ్యాడ్మింటన్ కోర్ట్) గాయత్రి నగర్, ఆర్.కె. లేఅవుట్, మిథిలా నగర్ లలో (బాస్కెట్ బాల్, వాలీబాల్) లను నిర్మించడంతోపాటు వీలైనన్ని క్రీడా మైదానాలలో వాకింగ్ వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయాలి.

లిపార్కుల సుందరీకరణతో మెరుగైన జీవన ప్రమాణం. నియోజకవర్గం లోని పార్కుల సుందరీకరణతో ఆహ్లాదకర వాతావరణాన్ని రూపొందించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలి. ఇందులో భాగంగా పార్కులలో వాకింగ్ ట్రాకులు, ఓపెన్ జిమ్ముల నిర్మాణంతోపాటు పాత పార్కుల నిర్వహణకు చర్యలు చేపట్టండి.

లిజంక్షన్ల అభివృద్ధితో రహదారులకు ఆహ్లాదకరమైన రూపం.బాలానగర్ – నర్సాపూర్ ప్రధాన రహదారిలోని షాపూర్ నగర్ చౌరస్తా, సూరారం చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద గల చౌరస్తాలతో పాటు గాజుల రామారం చౌరస్తా, జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ చౌరస్తాలను అభివృద్ధి పరచాలి.

లిబతుకమ్మ ఘాట్ ల నిర్మాణంతో మరింత ఘనంగా పూల పండుగ...లి

మహిళలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించే బతుకమ్మ పండుగలో భాగంగా బతుకమ్మ బండలో నిర్మించిన బతుకమ్మ ఘాట్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇలాంటి బతుకమ్మ ఘాట్లను నియోజకవర్గం లోని నీ ప్రాంతాలలో వీలైనన్ని చోట్ల నిర్మించి మహిళా సోదరీమణులకు అందుబాటులో తీసుకురావాలి.

లిరహదారుల అభివృద్ధి... నియోజకవర్గ అభివృద్ధికి సూచిక.

రోడ్ల అభివృద్ధికై ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జలమండలి శాఖ వారు పూర్తిచేసిన డ్రైనేజీ, తాగునీటి సరఫరా పైప్లైన్ రోడ్, రోడ్లను గమనించి వాటిని గుర్తించి తక్షణమే అక్కడ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆ శాఖతో సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్లాలని, రోడ్ల అభివృద్ధితోనే నియోజకవర్గ అభివృద్ధిసూచిస్తుందనినియోజకవర్గంలోని ముఖ్య దారులైన జగద్గిరిగుట్ట – షాపూర్ నగర్ పైప్ లైన్ రోడ్డు విస్తరణను 80 ఫీట్లకు విస్తరించదాంతో పాటు రోడ్డులో 30 ఫీట్ల కల్వర్టు నిర్మాణానికై ప్రణాళికలు రూపొందించాలని, సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్డు, కుత్బుల్లాపూర్ గ్రామం రోడ్డు త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఈఈలు లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డిఈ రూపాదేవి, పాపమ్మ, శిరీష, ఏఈలు మల్లారెడ్డి, కల్యాణ్, తిరుపతి, స్వాతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పష్టమైన వైఖరి తేల్చాలని ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి హెచ్చరిక






**హైదరాబాద్, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి–** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టమైన వైఖరి తెలియజేయాలని ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి హెచ్చరించింది మంగళవారం నాడు సోమాజిగూడ ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశంలో ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి కన్వీనర్ జి చెన్నయ్య విలేకరులతో మాట్లాడుతూ దేశంలో కులగన్నుకు కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా ఉందని చెప్పారు మందకృష్ణ మాదిగ ప్రధాని నరేంద్ర మోడీని ఒప్పించి కులగన్న చేయించారని తెలిపారు ఉత్తంకుమార్ రెడ్డి కమిటీ రద్దుచేసి సిటింగ్ జడ్జ్తో నియమించాలని ఉపసంఘాన్ని నియమించిన జీవన్ వెంటనే వెబ్సైట్లో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీని వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసి ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ తక్షణమే ప్రారంభించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బీర బాలకృష్ణ బూర్గుల వెంకటేశ్వర్లు గోపోజు రమేష్ బాబు నాను తాలూకా అనిల్ బైండ్ల శ్రీనివాస్ బంగి ఆనందరావు పొట్ట మధుకర్ కె ఎల్ల స్వామి ఎమ్మెస్ కే ఆకాష్ చేతన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

# వరద బాధితుల విరాళాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరుగుతుంది





**హైదరాబాద్, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి–** దయచేసి నిరుద్యోగ కళాకారులు మంగళవారం ఉదయం 10 గంటలకు సికింద్రాబాద్ క్లాక్ టవర్, అమరవీరుల స్థూపం దగ్గర నుండి ఖమ్మం వరద బాధితుల విరాళాల సేకరణ కు శ్రీకారం చుట్టడం జరుగుతుంది. కావున గ్రూప్లో ఉన్న సభ్యులందరూ ప్రతి ఒక్కరూ గోసి గొంగడి ఎర్ర టవర్ కళాకారుల వేషధారణలో రాగలరని మరి అదే విధంగా స్త్రీలు కూడా కాస్ట్యూమ్స్ తో రావాల్సిందిగా ప్రతి ఒక్కరిని కోరుతున్నాం ఎందుకు అనగా హైదరాబాద్ రాజధానిలో నిరుద్యోగ కళాకారులు ఉన్నారని అందరూ గమనిస్తూ ఉంటారు కాబట్టి దయచేసి అన్యత భావించకుండా ప్రతి ఒక కళాకారుడు మహిళా కళాకారులు తప్పక ఈ కార్యక్రమంలో పాల్గొని విరాళాల సేకరణలో పాల్గొన్న వారికే మొదటి ప్రాధాన్యత ఉంటదని రాష్ట్ర కమిటీ పెద్దలు తెలిపారు కావున ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి రాగలరని కోరుతున్నాను. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జ్ జవ్వాజి ప్రవీణ్ కుమార్లి

# మహిళ హత్య : చెవి కమ్మలు ముక్కుపుడక చోరీ



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 (నవభూమి ప్రతినిధి)** మల్లంపేట కు చెందిన సాయికుమార్ డ్యూటీకి వెళుతూ తన తల్లి శారద(50).ను విఘ్నేశ్వర మిల్క్ పాయింట్ దగ్గర వదిలి తన ఆఫీసు కి వెళ్ళినాడు. తరువాత అదే రోజు రాత్రి సమయం 0830 గం. లకు ఫోన్ చేయగా శారద ఫోన్ లిఫ్ట్ చేయలేదు. అప్పుడు పక్క పోర్షన్ లో వుండే నరేష్ కు ఫోన్ చేసి చెప్పగా తను వెళ్ళి చూసే సరికి ఫిర్యాదు తల్లి శారద మాస్టర్ బెడ్ రూమ్ లో అపస్మారక స్తితిలో వుంది. వెంటనే అక్కడకు వెళ్ళి చూడగా తన అమ్మ శారద చనిపోయి వుంది తన చెవి కమ్మలు, ముక్కు పుడక కనిపించడం లేదు అని శారద ను గుర్తు తెలియని వారు చంపి వుండవొచ్చు అని పేర్కొన్నాడు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నా రు.

# సుస్థిరమైన అభివృద్ధిలో శాసన వ్యవస్థల పాత్ర








**హైదరాబాద్, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి–** లోక్ సభ స్పీకర్ శ్రీ ఓంబిర్లా అధ్యక్షతన పార్లమెంట్ భవనం లోని ప్రధాన కమిటీ హాల్ లో జరుగుతున్న 10వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రిజీయన్ కాన్ఫరెన్స్లో పాల్గొంటున్న తెలంగాణ శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రెటరీ డా. వి నరసింహా చార్యులు, జాయంట్ సెక్రెటరీ ఉపేందర్ రెడ్డి. ఈరోజు జరిగిన " సుస్థిరమైన అభివృద్ధిలో శాసన వ్యవస్థల పాత్ర" అంశంపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రసంగిస్తూ... సుస్థిరమైన అభివృద్ధి అనేది సామాజికంగా, ఆర్థికంగా, పర్యావరణ పరంగా ప్రస్తుత కాలంతో పాటుగా భవిష్యత్తు తరాలకు కూడా వర్తిస్తుంది. భారతదేశంలోని పార్లమెంట్, రాష్ట్రాల శాసన వ్యవస్థలు సుస్థిరమైన అభివృద్ధి కొరకు ఉద్యేశించిన చట్టాలను రూపొందించడం, అవసరమైన నియమాలను రూపొందించడంతో పాటుగా వాటి అమలును నిత్యం వివిధ స్థాయిలలో పర్యవేక్షిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సుస్థిరమైన అభివృద్ధి కోసం ఐక్యరాజ్య సమితి పేదరికం, అసమానత్వం, పర్యావరణ క్షీణత, వాతావరణ మార్పులపై 2015 లో రూపొందించిన నియమాలు మన పార్లమెంట్, రాష్ట్రాల శాసన వ్యవస్థలకు మార్గదర్శకాలుగా ఉన్నాయి. మన పార్లమెంట్ లో , రాష్ట్రాల శాసనసభ లలో సుస్థిరమైన అభివృద్ధి అమలు కోసం నిత్యం సమావేశాలు, సమాలోచనలు, చర్చలు జరపడం, చట్టాల రూపకల్పన, నియమావళి రూపొందించడం జరుగుతుంది. పార్లమెంట్ కమిటీలు అయిన పర్యావరణ, సైన్స్, టెక్నాలజీ స్టాండింగ్ కమిటీలు చట్టాల రూపకల్పనలో క్రీయాశీలకంగా వ్యవహరిస్తున్నాయి. 1986 లో రూపొందించిన పర్యావరణ పరిరక్షణ చట్టం, 1980 లో రూపొందించిన అటవీ సంరక్షణ చట్టం శాసన వ్యవస్థల నిబద్ధతకు నిదర్శనం. సుస్థిరమైన అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వాలు కెటాయించే విదంగా శాసన వ్యవస్థలు కృషి చేస్తున్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చట్టంగా రూపొందించడం ద్వారా ప్రభుత్వాలు పేదలకు ఉపాధి కల్పించడాన్ని హక్కుగా మార్చాయి.అదేవిదంగా ప్యారీస్ ఒప్పందానికి అనుగుణంగా సస్థిరమైన అభివృద్ధిలో భాగస్వామ్యమైన అంతర్జాతీయ కమిటీలపై పార్లమెంట్ విభాగాలు నిత్యం పర్యవేక్షిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం నూతనంగా 2014 లో ఏర్పడింది. అయినా సస్థిరమైన అభివృద్ధిలో చెప్పుకోదగిన మార్పును నమోదు చేస్తుంది. శాసనసభ, శాసనమండలిల సహకారంతో క్షేత్ర స్థాయిలో సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నది. సుస్థిరమైన అభివృద్ధి కోసం తెలంగాణ శాసనసభ రూపొందించిన చట్టాలు రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ రూపొందించిన చట్టాలతో తెలంగాణ రాష్ట్రం విద్య, ఆరోగ్యం, సమానత్వం, పరిశుభ్రమైన త్రాగునీరు, ఆర్థిక వృద్ధి వంటి రంగాలలో జాతీయ ర్యాంకింగ్ లో అగ్రస్థానంలో ఉండడానికి దోహదం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 2023 లో అధికారం లోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తుంది. అధికారం లోకి వచ్చిన మొదటి వారం రోజుల లోనే ప్రభుత్వ ఆర్ టీ సి బస్సులలో రాష్ట్రమంతా మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500 లకే గృహ వినియోగ గ్యాస్ సిలెండర్ పథకాలను అమలు చేసింది. ఈ రెండు పథకాల అమలు రాష్ట్రంలో మహిళా సాధికారతకు తోడ్పడింది. అదేవిదంగా పేదలకు ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించడానికి ఉద్యేశించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచడం జరిగింది. ఈ పెంపుదలతో పేదలకు ఖరీదైన వైద్యం ఉచితంగా అందుతుంది. 200 యూనిట్ల లోపు విద్యుత్తును వాడే పేద గృహ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా రైతాంగం మేలు కోసం దేశ చరిత్రలో మొదటిసారిగా రెండు లక్షల రూపాయల రుణమాఫి అమలు చేయడం జరిగింది. ఈ రుణమాఫితో రైతాంగానికి పెద్ద ఎత్తున మేలు జరగడంతో పాటుగా తిరిగి రైతులు కొత్త రుణాలను పొందడానికి అవకాశం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుస్థిరాభివృద్ధిలో తీసుకుంటున్న చర్యలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక మోడల్ గా ఉంటున్నాయి. 2030 సంవత్సరానికి భారతదేశ సుస్థిరాభివృద్ధి లక్ష్యంలో చట్టసభలు నిర్మాణాత్మక పాత్ర పోషిస్తూ పాలన వ్యవస్థ, కమ్యూనిటీ భాగస్వామ్యంతో క్రియాశీల పాత్ర పోషించాలని అభిప్రాయపడుతున్నాను.

# తిరుమల దేవస్థానంలో ప్రజా ఆహార అడిట్ తప్పనిసరి




**ఖైరతాబాద్ సెప్టెంబర్24(నవభూమి ప్రతినిధి)–** తిరుమల దేవస్థానంలో ప్రజా ఆహార అడిట్ తప్పనిసరి తిరుమల దేవస్థానంలో ప్రసాదం పుణ్యాహారాలకు సంబంధించిన పదార్థాలనాణ్యతను పర్యవేక్షించడం, ప్రజా సూపర్విజన్తో పాటు ఆహార అడిట్ నిర్వహించడం అత్యవసరం అని తెలంగాణా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సనత్నగర్ ఇన్ఛార్జ్ డాక్టర్ కోట నీలిమ తెలిపారు. ఇటీవల తిరుపతి లడ్డు వివాదాన్ని దృష్టిలో ఉంచుకొని, డాక్టర్ నీలిమ పేర్కొన్నది ఏమనగా, "తిరుమల దేవస్థానం అనేది ప్రజల సమిష్టి కృషితో అభివృద్ధి చెందినది. ఈ ఆలయం ప్రజలకే చెందింది. ప్రాచీన కాలం నుంచీ వేల సంవత్సరాల నాటి సంప్రదాయం ఇది, దీనిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ప్రధానమైనది. ఈసంప్రదాయాన్ని మళ్లీ పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది అని ఆమె అన్నారు. ఆమె మరో అంశాన్ని ప్రస్తావిస్తూ భద్రత పేరుతో ఆలయంలో జరుగుతున్న పుణ్యకార్యకలాపాలు ప్రజల చూపుకుదూరంగా ఉండకూడదు పారదర్శకతతో ప్రసాదం ఇతర ఆలయ కార్యాలు నిబంధనలకు అనుగుణంగా, ఆలయ గౌరవాన్ని నిలబెట్టేలానిర్వహించబడతాయి, అనిఅన్నారు. తిరుమల తిరుపతి ఆలయంపై రెండు పుస్తకాలు రచించిన డాక్టర్ నీలిమ మాట్లాడుతూ, ఆమె మొదటి పుస్తకం 'తిరుపతి, ఒక జీవన విధానం' వివిధ భాషల్లోకి అనువాదం చేయబడిందని






తెలిపారు. ఈ పుస్తకం స్కంద మహాపురాణంలోని వ్రాసిన దృక్కోణాల ఆధారంగా ఆలయ ఉత్పత్తి చరిత్రను అన్వేషిస్తుంది. ఈ పుస్తకంలో ఆమె ఆలయానికి సంబంధించిన శాసనాలనువిశ్లేషిస్తూవాటిచరిత్రనువివరించారు. డాక్టర్ నీలిమ రెండవ పుస్తకం 'సేక్రేడ్ ఫుడ్స్ ఆఫ్ గాడ్'లో తిరుమలలో స్వామివారికి నివేదించబడే నైవేద్యాలు, ప్రసాదాలపునాదిసంప్రదాయాలనువివరించారు. తిరుపతి లడ్డు ప్రసాదం కలుషితమైన విషయం సంచలనం రేపింది. ఈ వివాదం వల్ల ఆహార నాణ్యతపై సమగ్ర విచారణ అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, డాక్టర్ కోట నీలిమ "పెద్దల పర్యవేక్షణను పునరుద్ధరించడం ద్వారా మన సంప్రదాయాలను గౌరవిస్తాము, అలాగే ప్రసాదం భక్తి నిజమైనప్రతీకగానిలిచిపోతుంది," అని అన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భారీగా దరఖాస్తులు





**హైదరాబాద్, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి-** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 360 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 138, విద్యుత్ శాఖ కు సంబంధించి 38, పంచాయతి రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 36, ఎస్సీ సంక్షేమ శాఖ కు సంబంధించి 26, మున్సిపల్ శాఖకు సంబంధించి 17, ఇతర శాఖలకు సంబంధించి 105 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ ప్రముఖులతో సమావేశం







**హైదరాబాద్, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి-** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావు పార్టీకి చెందిన బీసీ ప్రముఖులతో సమావేశ మయ్యారు తమిళనాడులో బీసీల సంక్షేమం, సముద్ధరణ కు అమలవుతున్న పథకాలు,కార్యక్రమాల అధ్యయనానికి పార్టీకి చెందిన బీసీ నాయకులు త్వరలో ఆ రాష్ట్రంలో పర్యటిస్తారు ఈ సందర్భంగా కేటీఆర్ మంగళవారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బూడిద భిక్షమయ్య గౌడ్ తదితరులతో భేటీ అయ్యారు బీసీ నాయకులతో కేటీఆర్ పలు అంశాలపై లోతుగా చర్చించారు,పలు సూచనలు చేశారు ఈ సమావేశంలో తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, ఆంజనేయులు గౌడ్,శుభప్రద పటేల్, ఉపేంద్రాచారి,కిశోర్ గౌడ్, నాయకులు చిరుమళ్ల రాకేష్,గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాజారాం యాదవ్, రవీందర్ సింగ్,ఆలకుంట హరి,వొడపల్లి మాధవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు

## 'థామ్సన్ స్మార్ట్ టీవీలు, వాషింగ్ మెషిన్, స్పీకర్లపై 'లార్జర్ దాన్ లైఫ్' డిస్కౌంట్ల ఆవిష్కరణ

■ పూర్తిగా ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్‌ను ప్రారంభించింది









**ఖైరతాబాద్ 24 సెప్టెంబర్ (నవభూమి పతినిది)-** థామ్సన్ స్మార్ట్ టీవీలు, వాషింగ్ మెషిన్ %డ% స్పీకర్లపై "లార్జర్ దాన్ లైఫ్" డిస్కౌంట్‌లను ఆవిష్కరిస్తుంది", పూర్తిగా ఆటోమేటిక్ వాషింగ్ మెషిన్ మోడల్‌ను
పూర్తిగా ఆటోమేటిక్ వాషింగ్ మెషిన్ మోడల్‌ను ప్రారంభించింది బిగ్ బిలియన్ డేస్ సందర్భంగా ముందస్తు యాక్సెస్ సెప్టెంబర్ 26, 2024 నుండి ప్రారంభమవుతుందిథామ్సన్ టీవీలు ప్రత్యేకమైన 3-నెలల ఓ టి టి ప్లే సబ్‌స్క్రిప్షన్‌పై నమ్మశక్యం కాని ధరలు!హైదరాబాద్, 24 సెప్టెంబర్ 2024: ఫ్రెంచ్ వినియోగదారు ఉపకరణాల బ్రాండ్ థామ్సన్ 27 సెప్టెంబర్, 2024 నుండి ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డే సేల్ సందర్భంగా స్మార్ట్ టీవీలు, వాషింగ్ మెషీన్‌లు %డ% స్పీకర్లపై సంవత్సరంలో అతిపెద్ద డీల్‌లను ప్రకటించింది. 26 సెప్టెంబర్ 2024న ముందస్తుయాక్సెస్‌తోప్రారంభమవుతుంది.కస్టమర్‌లు తమ తోమంస న్ ఆండ్రాయిడ్ టి వి స్లో ప్రత్యేకంగా . సోనీ ల్ఐ 27 ఇతర ఒరిజినల్ యాప్‌లకు 3-నెలల ఓ టి టి. ప్లే సబ్‌స్క్రిప్షన్‌ను ఉచితంగా అందుకుంటారు.ఐ ఎన్ ఆ ర్ 5,999/ థామ్సన్ తక్కువ ధరలతో ప్రారంభమై, ప్రతి విభాగంలో అత్యంత సరసమైన ఉత్పత్తులను అందిస్తూ కొన్ని అసమానమైన ఆఫర్‌లను అందించడానికి సిద్ధంగా ఉంది. థామ్సన్ టాప్ లోడ్ ఫుల్లీ ఆటోమేటిక్ వాషింగ్ మెషిన్ మోడల్‌ను ఆకర్షణీయమైన మెరూన్ కలర్‌తో అత్యంత పోటీతత్వ ధర ఐ ఎన్ ఆర్ 12,999కి విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది.థామ్సన్ ఇటీవల ఆల్ఫాబీట్25 ఆల్ఫాబీట్60 అనే రెండు ఫ్లాగ్‌షిప్ సౌండ్‌బార్‌లతో తన కొత్త కేటగిరీ ఆడియోను ప్రారంభించినట్లు ప్రకటించింది. వచ్చే ఆరు నెలల్లో 20కి పైగా మోడళ్లను విడుదల చేసేందుకు థామ్సన్ సన్నాహాలు చేస్తోంది. రెండు కొత్త సౌండ్ బార్‌లు బి బి డి కోసం ప్రత్యేకంగా ఐ ఎన్ ఆర్ ధరతో ఉంటాయి.8:19 వద్దఆల్ఫాబీట్ సిరీస్: పనితీరు కోసం నిర్మించబడింది, ప్రతి స్పేస్ కోసం రూపొందించబడింది
భారతీయ గృహాల కోసం అల్టిమేట్ సౌండ్ ఎక్స్‌పీరియన్స్ ఆల్పచ్‌ఆ బి 60 ఎలా టి అనేది 60-వాట్ల పవర్‌హౌస్ సౌండ్ బార్, ఇది సొగసైన సబ్ వూఫర్‌తో అమర్చబడింది, ఇది లోతైన, లీనమయ్యే ధ్వనిని అందజేసేటప్పుడు ఏ గది పరిమాణానికైనా సరిపోయేలా రూపొందించబడింది. కొత్త డిజైన్ ఫిలాసఫీ హై-ఎండ్ ఆడియో ఇంజినీరింగ్‌ను చక్కదనంతో మిళితం చేస్తుంది, ఇది ఆధునిక భారతీయ నివాస స్థలాలకు సరిగ్గా సరిపోతుంది. 2.1 ఛానెల్ ఆడియో సిస్టమ్ ఆ ర్ జి బి లైటింగ్ మోడ్‌లతో, మీ హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సెటప్ సౌండ్ సౌందర్యం రెండింటినీ ఎలివేట్ చేస్తుంది. మెటల్ మెష్ గ్రిల్ అధునాతనతను జోడిస్తుంది, అయితే బేస్ వద్ద ఉన్న లైట్లు మీ మానసిక స్థితికి సరిపోయేలా బహుళ రంగు మోడ్‌లతో అనుకూలీకరించడానికి అనుమతిస్తాయి. సరిపోలని స్పష్టతతో పోర్టబుల్ పవర్ పోర్టబుల్ ఇంకా శక్తివంతమైన సౌండ్ సొల్యూషన్‌ను కోరుకునే వారికి, 25 సరైన ఎంపిక. ఈ కాంపాక్ట్ 25-వాట్ సౌండ్‌బార్ 200 మం ఎ ఛ్ బ్యాటరీతో వస్తుంది, ఇది 16 గంటలు అందిస్తుందిప్రత్యుత్తరం ఇవ్వండిఅది లేకపోవడం డానిటా ఎయిర్‌ప్లేకు కూడా మద్దతు ఇవ్వండి. టీవీ రిమోట్‌లలో వాయిస్ సెర్చ్, నెట్‌ఫ్లిక్స్, యూట్యూబ్, గూగుల్ ప్లే కోసం గూగుల్ అసిస్టెంట్ కోసం షార్ట్‌కట్‌లు ఉన్నాయి.రియల్‌టెక్ ప్రాసెసర్‌తో ఉన్న థామ్సన్ %ఖీూ% టీవీలు బెజెల్-లెస్ డిజైన్, 30 స్పీకర్లు, డాల్బీ డిజిటల్, నెట్‌ఫ్లిక్స్‌లో నిర్మించిన ప్రీమియం ఫీచర్‌లతో 11తో ప్యాక్ చేయబడ్డాయి, 6,000 కంటే వంటి గేమ్‌లు , జీ5, సోని లైవ్, 500,000 టి వి షోలతో స్టోర్.4కేడిస్ప్లేతో. థామ్సన్ టివిలు బెజెల్ తక్కువగా ఉంటాయి డాల్బీ ఆడియో స్టీరియో బాక్స్ స్పీకర్‌లు,9 16 జి బి అ ర్ ఓ మం డ్యూయల్ బ్యాండ్ (2.4 ం 5తో వస్తాయి) వంటి అనేక అద్భుతమైన ఫీచర్‌లు.థామ్సన్ టీవీలు పూర్తిగా ఫ్రేమ్‌లెస్ , డాల్బీ అట్మోస్, డాల్బీ డిజిటల్ ప్లస్, డి టి య స్ ట్రూసరౌండ్, బెజెల్‌లెస్ డిజైన్, 40డాల్బీ ఆడియో స్టీరియో బాక్స్ స్పీకర్, బ్యాండ్ తో డాల్బీ విజన్‌తో పూర్తిగా లోడ్ చేయబడ్డాయి. 2.4 ం 5) మరిన్ని.

## పిడుగుపాటుకు గుర్రై పాడి ఆవుల మృతి

■ నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలి

■ తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకులు బట్టు శ్రీనివాస్ వినతి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24 (నవభూమి ప్రతినిధి):** పిడుగుపాటుకు గుర్రై రెండు పాడి ఆవులు మృతి చెందిన సంఘటన యాచారం మండలం మాల్ గ్రామ అనుబంధ కిషన్ పల్లిలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి రైతు కలకొండ నరసింహ తెలిపిన ప్రకారం కిషన్ పల్లి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షంతో వ్యవసాయ పొలంలో పిడుగుపాటుకు గుర్రై రెండు పాడి ఆవులు మృతి చెందాయి. ఉదయం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూడగ ఆవులు మృత్యువాత పడి ఉండడంతో చనిపోయిన ఆవులను చూసి రైతు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఒక్క ఆవు ఖరీదు రూ. 75 వేల విలువ ఉంటుందని, రెండు ఆవులకు కలిపి రూ. 1.50 లక్షల నష్టం వాటిల్లింది. ఉన్న రెండు ఆవులు మృతి చెందడంతో రైతు బోరున వినిపించాడు. తనను ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నారు.



**నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలి**

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్‌లిలిలి
ఆడి ఆవులు మృతి చెందగా నష్టపోయిన రైతు కలకొండ నరసింహను కాంగ్రెస్ పార్టీ యాచారం మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ పరామర్శించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి విషయాన్ని వివరించి, నష్ట పరిహారం కోసం యాచారం మండలం తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసారు. అనంతరం మాట్లాడుతూ పాడి ఆవులు మృతి చెందడంతో రైతు నరసింహ తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బండారి శేఖర్, నీలం చక్రపాణి, ఎల్లపల్లి రాజు, చెలిమల బాలకృష్ణ, జక్కర్త రవి, రావుల రమేష్ తధితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలి కుటుంబాకి పరామర్శ

## అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి , సెప్టెంబర్ 24 :** సర్కిల్ 27 అల్వాల్ మున్సిపాలిటీ లో పారిశుద్ధ కార్మికురాలుగా పనిచేస్తున్న కళ్యాణి మూడు రోజులుగా అస్వస్థతకు గురై సోమవారం మరణించింది ఆమె భర్త కూడా సతీష్ ఎస్ఎఫ్ఏ గా అల్వాల్ మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్నారు మరణ వార్త విని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్లో పనిచేస్తున్న ఎస్ఎఫ్ఏలు పారిశుద్ధ కార్మికులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

# భౌరంపేట్ సింహపురి కాలనీలో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేసే, వారిపై చర్యలు తీసుకోవాలి




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మునిసిపల్ పరిధిలో నేటి భౌరంపేట్ పరిధిలోని సింహపురి కాలనీలో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు సుత్తి రెడ్డి, కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సింహపురి కాలనీలో అడ్డగోలు నిర్మాణాలు,సెట్ బ్యాగ్ వదలకుండా , చేస్తున్నా, వారిపై చర్యలు తీసుకోవాలని దుండిగల్ కమీషనర్ ను కలిసి, సుత్తి రెడ్డి, కృష్ణా రెడ్డి ఫిర్యాదు చేశారు. మియాపూర్ రోడ్డు నుంచి బౌరంపేట్ కు వేళ్లే రోడ్డు వుంది పీట్ల రోడ్డు ఉండాలన్నారు. హెచ్ ఎం డిఎ, మున్సిపల్ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తున్నారని , వారిపై చర్యలు తీసుకొని, అక్రమ నిర్మాణాలను కూల్చి చేయాలనీ సుత్తి రెడ్డి, కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.

# 633 ఫార్మాసిస్టు గ్రేడ్ 2 పోస్టుల నోటిఫికేషన్

**హైదరాబాద్-నవభూమి:** వైద్య ఆరోగ్యశాఖ నుంచి 15 రోజుల వ్యవధిలో మూడో నోటిఫికేషన్ జారీ అయింది. ఈ మేరకు వైద్యశాఖలో ఖాళీగా ఉన్న 633 ఫార్మాసిస్టు గ్రేడ్ 2 పోస్టులను భర్తీ చేయనున్నారు. మంగళవారం బోర్డు కార్యదర్శి గోపికాంత్‌రెడ్డి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 11న 1284 ల్యాబ్ టెక్నిషియన్ పోస్టులతో ఒకటి, గతవారం 2050 స్టాఫ్‌నర్సుల పోస్టులతో మరో నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మూడు నోటిఫికేషన్ల ద్వారా 3,967 పోస్టుల భర్తీకానున్నాయి. అర్హులైన అభ్యర్థులు అక్టోబరు 5 నుంచి 21వ తేదీ (సాయంత్రం ఐదింటి దాకా) వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని బోర్డు కార్యదర్శి కోరారు. దరఖాస్తుల్లో ఏమైనా పొరపాట్లు ఉంటే అక్టోబరు 23-24 తేదీల మధ్య ఎడిట్ చేసుకునేందుకు అవకాశమిచ్చారు. నవంబరు 30న రాత పరీక్ష కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ)లో, ఇంగ్లిషులోనే ఉంటుందని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్దతిలో పనిజేసే వారికి వెయిటేజ్ కల్పించారు. ఇందుకు సర్కారీ దవాఖానాల్లో పనిజేస్తున్నట్లు ఎక్స్‌పీరియెన్స్ సర్టిఫికేట్‌ను జత చేయాల్సివుంటుంది. అలాగే అభ్యర్థులు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి అని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. అభ్యర్థులు ఈ ఏడాది జూలై 1 నాటికి 46 ఏళ్లకు మించి ఉండకూడదు.

# సహకార సంఘాల ద్వారా రైతులకు ఎంతో లబ్ధి

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం 51వ మహాజన సభ
- రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ







**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24 (నవభూమి ప్రతినిధి):** సహకార సంఘాల ద్వారా రైతులకు ఎంతో లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయాంజాల్ మున్సిపల్ కేంద్రంలోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్ లో రైతు సేవా సహకార సంఘం 51వ మహాజన సభ సమావేశం తెలంగాణ రాష్ట్ర సహకార ఏపేక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘాల బలోపేతానికి తోడ్పాటు అందించాలని సూచించారు. సకాలంలో పంట రుణాలు అందించడం ద్వారా రైతులు పంటలు వేసుకోగలుగుతున్నారని అన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. రైతుల శ్రేయస్సు కోసం సహకార సంఘాలు అన్ని విధాలుగా పనిచేస్తున్నాయని గుర్తు చేశారు. సేవా సహకార సంఘం లిమిటెడ్ సంఘాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నదని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని చెప్పారు. వాటిని ప్రతి రైతుకు చేర్చేందుకు సహకార సంఘాలు వారధిగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని వివరించారు. రైతుల శ్రేయస్సు ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వానికి రైతులు బాసటగా నిలవాలని కోరారు. అనంతరం పలువురు రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేశారు. ఈ సమావేశంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, సీఈఓ రాందాస్, జిల్లా రైతు బంధు మాజీచైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ లు కోషిగ ఐలయ్య, కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, సంఘం డైరెక్టర్ లు, రైతులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు మనమంతా పాటుపడాలి

- ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి
- మున్సిపాలిటీలో పకడ్బందీగా స్వచ్ఛత హీ సేవా






**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24 (నవభూమి ప్రతినిధి):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకు మనమంతా పాటుపడాలని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రపరిచారు. చెత్త, చెదారం తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు పరిసరాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని అన్నారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రతియటా ఒక్క మొక్కను నాటి దానిని పరిరక్షించాలని సూచించారు. తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడిన వారవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి, కమీషనర్ బాలకృష్ణ, ఏఈ వీరాంజనేయులు, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 55వ జాతీయ సేవా పథకం ఆవిర్భావ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణూ దేవ్ వర్మ

**కూకట్పల్లి, సెప్టెంబర్ 24, (నవభూమి ప్రతినిధి) :**55వ జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ఆవిర్భావ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అఫ్జల్ గంజ్ లో ని స్టెట్ సెంట్రల్ లైబ్రరీ లో జరిగిన ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణూ దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేషం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జె.న్.టి.యు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. శోభా రాణి, 1000 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్స్ లైబ్రరీ సిబ్బంది పాల్గొన్నారు





# నేడే కొంపల్లి ఎన్సిఎల్ కాలనీలో పెంపుడు జంతువులకు ,వీధి కుక్కలకు వాక్సిన్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 (నవభూమి ప్రతినిధి)** కొంప,పల్లి మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు కొంపల్లి పురపాలక సంఘం అధ్వర్యంలో బ్లూ (కాస్ సొసైటీ సంస్థ సౌజన్యంతో పెంపుడు జంతువులకు వీధి కుక్కలకు ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం తేదీ:25.09.2024 బుధవారం రోజున నార్త్ ఎన్సిఎల్ కాలనీ పార్కు నందు ఉదయం 8 నుంచి మధ్యాహ్న%శీ% ఒంటి గంట వరకు వ్యాక్సినేషన్ కార్యక్రమం జరు గుతుంది. ఈ అవకాశాన్ని పెంపుడు జంతువులు ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని వీధి కుక్కలకు ప్రత్యేక వ్యాక్సినేషన్ కొరకు సానిటరీ ఇన్స్పెక్టర్ (సెల్:8555052118) ని సంప్రదించాలని కొంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ సన్న శ్రీశైలం యాదవ్ మున్సిపల్ కమిషనర్ కె.శ్రీహరి తెలిపారు.

# ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్న దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు

### శంభీపూర్ క్రిష్ణతో పాటు,బిఆర్ఎస్ నాయకులు





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 (నవభూమి ప్రతినిధి )** నియోజకవర్గం నాగ్సాన్ పల్లి లోని శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్న దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ తో కలిసి ,వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు జీతయ్య, భీమ్ రెడ్డి, సత్తిరెడ్డి, మహిపాల్ వార్డు ప్రెసిడెంట్ , శ్రీధర్, నాయకులు శ్రీశైలం యాదవ్, మల్లేష్, పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు చేయించాలి

- రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి
- శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు చేయించడంలో నాయకులు, కార్యకర్తలు ముఖ్య భూమిక పోషించాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి పిలుపునిచ్చారు. కొండాపూర్ లోని మసీదుబండలో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ కర్లపూడి రాఘవేంద్రరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథి సామ రంగారెడ్డి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ ఎం.రవికుమార్ యాదవ్, ముఖ్య నాయకులు ప్రసంగించారు. బిజెపి రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, సురభి రవీందర్ రావు, బాల్ద అశోక్, శేరిలింగంపల్లి అసెంబ్లీ సభ్యత్వ ప్రముఖ్ తోపుగొండ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు పాతూరి కరుణ, పోరెడ్డి బుచ్చిరెడ్డి, వసంత్ కుమార్, కో కన్వీనర్ మణిభూషణ్, తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జన్మ దినోత్సవ వేడుకలను బుధవారం అన్ని బూత్ లలో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రతి ఇంటికి వెళ్లి కనీసం 100 మంది సభ్యులను నమోదు చేయాలని సూచించారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య భూమిక పోషించి దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. క్రియాశీల నాయకులు ప్రతి ఒక్కరూ 2000 నుండి 10000 మంది సభ్యులను నమోదు చేయాలని చెప్పారు. టోల్ ఫ్రీ నెంబర్ 8800002024 కు మిస్డ్ కాల్ ఇప్పించి తద్వారా వచ్చిన లింక్ లో వారి వివరాలను పూర్తి చేయించాలని గుర్తు చేశారు. ఈ సభ్యత్వ నమోదు సమావేశంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ తా హీ సేవా లో టాయిలెట్స్ ఉపయోగంపై అవగాహన








**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 24(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా, పబ్లిక్ టాయిలెట్స్ షీట్ టాయిలెట్ల వద్ద నిర్వహించడం జరిగింది, ముఖ్యంగా మున్సిపల్ పరిధిలో 6 పబ్లిక్ టాయిలెట్లు 6 షీ టాయిలెట్ నిర్మించడం జరిగింది . ప్రజలందరి బహిరంగ మాల మూత్ర విసర్జన చేయరాదని, ఈ టాయిలెట్స్ ని ఉపయోగించుకోవాలని సూచించడం జరిగింది, అదేవిధంగా ఈ టాయిలెట్లు కావలసినటువంటి అన్ని సౌకర్యాలను పరిశీలించి రిజిస్టర్ మైంటైన్ చేయడం జరిగింది, అదేవిధంగా వికలాంగులకు వారి సౌకర్యార్థం టాయిలెట్ల వద్ద ర్యాంపులను ఇతర సౌకర్యాలను కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామచందర్, మున్సిపల్ జవాన్లు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# 'మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్' 27న ప్రారంభం

- 5 నిమిషాలలోపు ప్రాసెస్ చేయబడిన తక్షణ రీఫండ్‌లను పరిచయం చేస్తుంది

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, (నవభూమి):** భారతదేశంలోని ఏకైక నిజమైన ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో ఈరోజు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్‌ను ప్రకటించింది. 27 సెప్టెంబర్ 2024న ప్రారంభం కానుంది, ఈ పండుగ సీజన్‌లో భారతదేశం అంతటా వినియోగదారులకు అనేక సరసమైన ఎంపికలను అందించడానికి ఈ ఫెస్టివ్ సేల్ రూపొందించబడింది. 30 కేటగిరీలలో 20 లక్షల మంది విక్రయదారులు 12 కోట్ల ఉత్పత్తుల జాబితాలతో, మీషో పండుగ షాపింగ్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, సరసమైన ధరకు దేశవ్యాప్తంగా దుకాణదారులకు సౌకర్యవంతంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. మీషో మాల్‌తో, కంపెనీ ది1,000 జాతీయ, ప్రాంతీయ బ్రాండ్‌ల విభిన్నమైన ఎప్పటికప్పుడు విస్తరిస్తున్న పోర్ట్‌ఫోలియోతో ఈ పండుగ సీజన్‌లో మిలియన్ల మంది భారతీయులకు బ్రాండెడ్ ఉత్పత్తులకు ప్రాప్యతను ప్రజాస్వామ్యం చేస్తోంది. గత రెండు నెలల్లోనే, మీషో లిబర్టీ, బాటా, రెడ్ టేప్, డబ్ల్యూ, ఆరేలియా, గో కలర్స్ ట్విన్‌బర్డ్స్ వంటి ప్రముఖ బ్రాండ్‌లను స్వాగతించింది, ప్లాట్‌ఫారమ్‌లో ఇప్పటికే అందుబాటులో ఉన్న విస్తారమైన ఎంపికను మెరుగుపరిచింది. ముఖ్యంగా, మీషో మాల్ నుండి ది75% ఆర్డర్‌లు టైర్ 2ం మార్కెట్‌ల నుండి ఉద్భవించాయి, వివిధ ప్రాంతాలలో ప్లాట్‌ఫారమ్ విస్తరిస్తున్న పరిధిని ప్రభావాన్ని నొక్కి చెబుతుంది. బ్రాండ్‌లను విస్తృత ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకురావాలనే దాని నిబద్ధతతో, మీషో మాల్ ఈ పండుగ సీజన్‌లో అసాధారణమైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది, ఇది మిలియన్ల మంది కస్టమర్‌లకు ఎంపికతో సాధికారత కల్పిస్తుంది. మీషో గోల్డ్ అనేది కస్టమర్‌ల పండుగలు సందర్భానుసారంగా ధరించే అవసరాలకు వెళ్లే గమ్యస్థానం, అధిక-నాణ్యత ఉత్పత్తులను అందిస్తోంది. మీషో బిజినెస్ జనరల్ మేనేజర్ మేఘా అగర్వాల్ మాట్లాడుతూ,




"సెప్టెంబర్ 27న ప్రారంభమయ్యే మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్ మిలియన్ల మంది భారతీయుల పండుగ షాపింగ్ ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. మీషో బ్యాలెన్స్ డోర్‌స్టెప్ ఎక్స్ఛేంజ్ వంటి యూజర్ ఫ్రెండ్లీ ఫీచర్‌లను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ మెరుగుదలలు షాపింగ్ ప్రయాణాన్ని సరళీకృతం చేయడానికి క్రమబద్ధీకరించడానికి రూపొందించబడ్డాయి, ఆన్‌లైన్ షాపింగ్‌ను ప్రతి ఒక్కరికీ సున్నితమైన అనుభవంగా మారుస్తుంది. ఈ ఫీచర్‌లు మా కస్టమర్‌ల కోసం తీసుకువచ్చే సానుకూల మార్పుల కోసం మేము ఎదురుచూస్తున్నాము కొనసాగుతున్న ఆవిష్కరణలకు కట్టుబడి ఉంటాము, ఈ పండుగ సీజన్ అంతకు మించి అతుకులు లేని షాపింగ్ అనుభవాన్ని అందిస్తాము.

## రాబోయే ఎమ్మెల్యే మధ్యంతర ఎన్నికల్లో కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలి

### బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

### శేరిలింగంపల్లి ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు






**కూకట్ పల్లి, సెప్టెంబర్ 24, (నవభూమి ప్రతినిధి) :** రాబోయే రోజుల్లో వచ్చే మధ్యంతర ఎమ్మెల్యే ఎలక్షన్స్ కానీ కార్పొరేషన్ ఎలక్షన్ లో గాని బిఆర్ఎస్ పార్టీని గెలిపించే విధంగా కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ భవన్ లో జరిగిన శేరిలింగంపల్లి ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశానికి మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కెటీఆర్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివి ప్రదర్శించి ఇద్దరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుకున్నారని, ఆ విషయాల్ను మాకు సంబంధం లేదన్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏమో మా పార్టీ వాళ్ళ జోలికి వస్తే, మా వాళ్ళు ఇంటికి వెళ్లి దాడి దాడి చేశారని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. అసలు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారని హేళన చేశారు. ఎమ్మెల్యే ఏమో హైకోర్టు తీర్పు వచ్చిన తర్వాత భయపడి, పీఏసీ చైర్మన్ తీసుకొని నేను బిఆర్ఎస్ లోనే ఉన్నానని అనడం..మొన్న జరిగిన సీఎల్పీ మీటింగ్ కు హాజరైన విషయంలో సీఎం ని కలవడానికి వచ్చాడని అనడం ఇష్టం వచ్చినట్టు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతున్నారన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం లోని డివిజన్ కమిటీలు అన్ని వేయాలని సూచించారు. మీరు ఎప్పుడు పిలిస్తే అప్పుడు వచ్చే విధంగా మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు మీకు అండగా ఉంటారని తెలిపారు.

## 15 లక్షల రేషన్‌కార్డుల రద్దు?

**హైదరాబాద్–నవభూమి:** రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న తెల్ల రేషన్‌కార్డుల్లో సుమారు 15 లక్షల కార్డులు రద్దయ్యే అవకాశాలున్నాయి. కార్డుదారులను గుర్తించేందుకు చేపట్టిన ఈ–కేవైసీ ప్రక్రియకు హాజరు కాకపోవడంతో వారందరినీ అనర్హులుగా ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు వారి కార్డులను రద్దు చేయనుంది. అర్హులైన వారికి కొత్త కార్డులను జారీ చేయనుంది. ఇందుకోసం అక్టోబరు నుంచి దరఖాస్తుల స్వీకరణకు చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం రాష్ట్ర మొత్తం జనాభా 3.83 కోట్లు కాగా, 89.96 లక్షల తెల్ల రేషన్‌కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం దరఖాస్తుదారుడి అర్హతలను పూర్తిగా విచారించకుండానే గతంలో కార్డులు జారీ చేయడంతో.. వీటి సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వచ్చింది. దీంతో వీరిలో అనర్హులను గుర్తించేందుకు గత ఏడాది అక్టోబరు నుంచి ఈ–కేవైసీ ప్రక్రియ చేపట్టింది. ఇందులో భాగంగా ప్రతి తెల్ల కార్డుదారుడు కుటుంబసభ్యులందరితో కలిసి బయోమెట్రిక్ ఇవ్వాలని ఆదేశించింది. ఈ ప్రక్రియ ఆరు నెలలపాటు కొనసాగి.. ఈ ఏడాది మార్చిలో ముగిసింది.

## జాతీయ యువజన అవార్డు గ్రహీతలకు న్యాయం చేయండి

■ ఎంపి ఈటలకు వినతిపత్రం అందజేసిన సభ్యులు





**ఖైరతాబాద్ సెప్టెంబర్ 24 (నవభూమి ప్రతినిది)–** జాతీయ యువజన అవార్డు గ్రహీతలకు న్యాయం చేయండి..ఎంపి ఈటెలకు వినతిపత్రం అందజేసిన సభ్యులుకేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా సేవా రంగంలో స్వామి వివేకానంద పేరు మీద ఏర్పడిన అత్యంత ప్రతిష్టాత్మకమైన పురస్కారం జాతీయ యువజన అవార్డు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తింపు సభ్యుల బృందం ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేరళ, అస్సాం, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తర్ ప్రదేశ్, రాజస్తాన్ లాంటి రాష్ట్రాల్లో జాతీయ యువజన అవార్డు గ్రహీతలకు ఆయా ప్రభుత్వాలు ఎంతో ప్రాముఖ్యతనిస్తున్నాయని, కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలల్లో కాని, అటు ప్రభుత్వ కార్యక్రమాలల్లోకానితమసేవలువినియోగించుకోకపోగా చివరికి మాకు మేముగా వెళ్లి, తమకు తాముగా పరిచయం చేసుకొని కార్యక్రమంలో పాల్గొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ యువజన అవార్డు గ్రహీతలను రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలల్లో భాగస్వాములు చేయాలనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం వాటిని భేఖాతరు చేస్తుందని అన్నారు. 2000 సంవత్సరానికి ముందు 1500కు పైగా ఉన్న యువజన సంఘాలు, ఈ క్రమంలో 100కు పైగా పడిపోవడం శోచనీయమనీ, కారణాలు ఏమైనా దేశ జనాబాలో సగానికి పైగా ఉన్న యువత అభివృద్ధికి, యువజన కార్యక్రమాలు లేకపోవడం యువతను నిరుత్సాహానికి గురిచేస్తున్నానడంలో అతిశయోక్తి లేదు కాబట్టి అభివృద్ధిని ఆకాంక్షిస్తూ వారికి సరైన దశాదిశ మార్గాన్ని అన్వేషించాలని విజ్ఞప్తి చేశారు. కనీసం రాష్ట్ర యువజన వ్యవహారాల శాఖా మంత్రి ద్వారా ఆయన సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్దాం అనుకుంటే ప్రస్తుతానికి ముఖ్యమంత్రి అధీనంలో యువజన వ్యవహారాల శాఖ ఉండటంతో రెండు మూడు సార్లు ప్రయత్నం చేసినా జాతీయ యువజన అవార్డులకు అపాయింట్మెంట్ దొరకని పరిస్థితుల్లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యంపి ఈటెల రాజెందర్ వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ఈ అంశంపై చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు సభ్యులు తెలిపారు.

## పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలి

■ జోనల్ కమిషనర్‌ను కలిసిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్




**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24, (నవభూమి ప్రతినిధి) :** నియోజకవర్గంలో కొనసాగుతున్న పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కోరారు. మంగళవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను మూసాపేటలోని ఆయన కార్యాలయంలో స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో గతంలో అనుమతులు పొంది కొనసాగుతున్న పనుల తోపాటు కొత్తగా చేయాల్సిన పనులపైనా, వాటి కోసం నిధుల విడుదల పైనా ఇరువురు చర్చించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ..మున్సిపాలిటీలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకవచ్చారు. నియోజకవర్గ పరిధిలో చేయాల్సిన పనులు కొన్ని ఉన్నాయని, వాటిని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్‌ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో నిర్మిస్తాం

■ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

■ పీజేఆర్ నగర్‌లో అధికారులతో కలిసి పనుల పరిశీలన



**కూకట్పల్లి, సెప్టెంబర్ 24, (నవభూమి ప్రతినిధి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో రూ.3 కోట్ల తో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో రూ.2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులను, రూ.1 కోటి రూపాయలతో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణం పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ లో 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఫంక్షన్ హాల్ నిర్మాణము,1 కోటి రూపాయల అంచనావ్యయం తో చిల్డ్రన్ పార్క్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. పీజేఆర్ నగర్ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు, ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు, జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. చిల్డ్రన్ ప్లే ఐటమ్స్ ఏర్పాటు చేస్తాం అని, పార్క్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామన్నారు. పార్క్ లో ఉదయం, సాయంత్రం వాకింగ్ కు వచ్చే పిల్లలు, పెద్దలు, వృద్ధులు సేద తిరడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్, ఎఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్లు మహాదేవ్, రవి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, మరేళ్ల శ్రీనివాస్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డూ వివాదంపై సిబిఐ విచారణ జరపాలి

- మైనార్టీ వర్గానికి చెందిన జగన్ చేసిన తప్పునకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి
- ఎంతో సహనం చూపుతున్న సనాతన సమాజానికి వందనం
- జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి–** కోట్లాది మంది ఆరాధ్య దైవమైన తిరుపతి వేంకటేశ్వర స్వామికి నివేదించే లడ్డూలో పంది, ఆవు కొవ్వు పదార్థాలతో తయారు చేసిన నకిలీ నెయ్యి వాడకంపై వెంటనే సీబీఐతో విచారణ జరిపించాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ డిమాండ్ చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటివి మళ్ళీ జరగకుండా కఠిన చట్టాలను తయారు చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. మైనార్టీ వర్గానికి చెందిన జగన్ మోహన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు గొప్ప హృదయంతో ఆనాడు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టితే, ఆయన తన నీచపు బుద్ధిని చూపించాడని కేఎస్ఆర్ గౌడ అన్నారు. ఇడుపులపాయ నుంచి శ్రీవారి పాదాల వరకు జగన్ పొర్లు దండాలు పెట్టి, తన తప్పును క్షమించమని యావత్తు భారత జాతిని కోరాలని ఆయన పేర్కొన్నారు. తమ దైవం పట్ల ఇంత ఘోర అపచారం చేసినా ఎంతో సహనం ప్రదర్శిస్తున్న సనాతన ధర్మ ప్రజలను ఆయన కొనియాడారు. ఇదే వేరే వారైతే సమాజాన్ని అల్లకొల్లోలం చేసేవారని ఆయన అన్నారు.

అనేక సంవత్సరాలుగా తమపై పలు రకాల దాడులు చేస్తున్నా భారత దేశం ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇస్తోందని, అన్ని రకాల ప్రజలను ఆదరిస్తోందని, అయినా కొందరు మూరు?ల వల్ల కుల మత వైషమ్యాలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ రోజు హైదరాబాదులోని మెట్టు గూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కేఎస్ఆర్ గౌడ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం, రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్ లతో కలిసి తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం కల్తీ గురించి జరుగుతున్న పరిణామాలను సమీక్షించారు. వేంకటేశ్వర స్వామి లడ్డూలో ఆవు కొవ్వు పంది కొవ్వు విషయాన్ని తలుచుకొని ప్రజలు తీవ్ర మనోవేదన చెందుతున్నారని వారు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎం. శ్రీనివాస్, బి.వెంకట్, ఎ. వెంకటేష్, రాజు, కృష్ణ నాయక్, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల

# సమితి సబ్బండ వర్గాల ఆత్మీయ సమ్మేళనం






**హైదరాబాద్, సెప్టెంబర్ : 24 నవభూమి ప్రతినిధి–** మంగళవారం నాడు హైదరాబాద్ రవీంద్ర భారతి లో నూతనంగా ఎన్నికైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి బీసీ సామాజిక వర్గాల కార్పొరేషన్ చైర్మన్ లకు ఆత్మీయ సన్మానం చేశారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో బీసీలకు సమన్యాయం కల్పించాలని కోరుతూ పిసిసి అధ్యక్షులు నూతనంగా ఎన్నికైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి బీసీ కులాల ఫెడరేషన్ సమితి ఆధ్వర్యంలో సబ్బండ కులాల కు సంబంధించిన దానిపై పూర్తి అవగాహన నాకు ఉందని ఆయన వారికి సుస్థిరమైన స్థానాన్ని కల్పిస్తానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పాలనలో బీసీలకు న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఆయన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బీసీల ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి విశిష్ట అతిథులు విచ్చేసి వారి ఔన్నత్యాన్ని.చాటారు లితెలంగాణ నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాషా మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రజా పాలనలోనైనా బీసీ లందరికీ సమన్యాయం కల్పించే విధంగా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. ఇందిరమ్మ రాజ్యంలో కూడా ముస్లిం మైనార్టీలను కలుపుకొని ముందుకు వెళ్లినటువంటి కన్నతల్లి లాంటి మా కాంగ్రెస్ పార్టీ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా ముస్లింలకు రిజర్వేషన్ కేటగిరిని ఏర్పాటు చేసి మాకు రావాల్సినటువంటి హక్కుల సాధన కొరకు అనునిత్యం కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని ఆయన తెలిపారు.ముస్లిం మైనారిటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రజా పాలనలో కూడా రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు న్యాయం చేకూరే విధంగా ఇందిరమ్మ రాజ్యం లో ఎలాగైతే ఉన్నారో ఈ ప్రజా పాలనలో కూడా రాష్ట్రాన్ని సుభిక్షంగా సుసంపన్నంగా తీర్చిదిద్దే విధంగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి అనేటువంటి తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించేటువంటి సంక్షేమ పథకాలు అందుకునే విధంగా అందరికీ ఆచరణలో ఉండే విధంగా సామాన్య నిరుపేద కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి కూడా సహాయము అందే విధంగా ఉంటుందని ఆయన అన్నారు.బీసీ లందరికీ సమన్యాయం కల్పించే విధంగా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ కులాల సమితి అనుబంధ సంఘాలు సబ్బండ వర్గాలలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# మినీ స్టేడియాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**కాటారం,సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం సాయంత్రం తిమ్మన్నకుంటలో మినీ స్టేడియం కొరకు కేటాయించిన స్థలాన్ని సందర్శించారు. సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జక్కు శ్రావణ్ కుమార్ సోమవారం రోజున ప్రజావాణీ లో ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మినీ స్టేడియం స్థలాన్ని సందర్శించి,ఐదు ఎకరాల 26 గుంటలు స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి పగడ్బంధీగా కాంపౌండ్ లోపల వాకింగ్ ట్రాక్,రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలియజేసాడు.మినీ స్టేడియం కు కేటాయించిన 5 ఎకరాల 26 గుంటలు స్థలానికి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ తో పాటుగా కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ నాగరాజు,పిర్యాదు దారుడు జక్కు శ్రావణ్ కుమార్, అధికారులు,నాయకులు పాల్గొన్నారు. మినీ స్టేడియం కలను కలగానే మిగుల నీయకుండ ప్రజలందరూ ముందుకు వచ్చి సహకరించగలరని నాయకులు కోరారు.ప్రజావాణి లో ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## క్యూ ఆర్ కోడ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మర్యాదపరంగా కలవడం జరిగింది. అనంతరం.డాడీస్ రోడ్" సేఫ్టీ క్యూఆర్ కోడ్నని ఎమ్మెల్యే కేపీ వివేకానంద చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని మనవి చేయడం జరిగింది.మీకు ఇంకేమైనా సమాచారందీనిగురించితెలుసుకోవాలనుకుంటే నన్ను కాంటాక్ట్ చేయండి. ఈ కార్యక్రమంలో అడపాశేషు, బాలే రావునవీన్ వర్మ. మాధవ యాదవ్., కృష్ణ. ,సంతోష్., మనీ వర్ధన్ ,సాయి ప్రవీణ్ పాల్గొనడం జరిగింది.

## నిజాంపేట్ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగా రాయ్ ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24:( నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ జన్మదినం సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,కార్పొరేటర్ రవి కిరణ్, నాయకులు బొబ్బా శ్రీనివాస్, సతీష్ రెడ్డి,కాలనీ వాసులు,తదితరులు . ఎంఎం







# ఎవెక్సియా లైఫ్‌కేర్ లిమిటెడ్ కన్వర్టిబుల్ వారెంట్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ నిధుల సమీకరణ ఆమోదించింది

**హైదరాబాద్, 24 సెప్టెంబరు (నవభూమి):** రసాయనాల వ్యాపారం, మధ్యవర్తుల తయారీ, వ్యవసాయోత్పత్తులు, ఇతర వినియోగ వస్తువుల ఉత్పత్తుల్లో నిమగ్నమైన ఎవెక్సియా లైఫ్‌కేర్ లిమిటెడ్ 24 కోట్ల కన్వర్టబుల్ వారెంట్ల జారీకి ఆమోదం తెలిపినట్లు ప్రకటించింది. కంపెనీ, ధర రూ. 3.60/- వారెంట్‌కి మొత్తం రూ. 86.40 కోట్లు ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా, కంపెనీ సభ్యులు ఇతర నియంత్రణ అధికారుల ఆమోదానికి లోబడి, బహుశా వర్తించవచ్చు. ఇటీవల, కంపెనీ జూలై 9, 2022న జరిగిన వార్షిక సాధారణ సమావేశంలో విదేశీ కరెన్సీ కన్వర్టిబుల్3 బాండ్ల జారీని ఆమోదించినట్లు కంపెనీ ప్రకటించింది. బోర్డు నిబంధనల ప్రకారం 25 బాండ్‌లను ఈక్విటీ షేర్లుగా మార్చడాన్ని పరిశీలించి ఆమోదించింది. ఎఫ్సిసిబి ఆనందం సమస్య. ఇటీవల, జూన్ 17, 2024న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు కూడా ఎఫ్ సి సి బ ఇష్యూ నిబంధనలు షరతుల ప్రకారం 75 బాండ్లను ఈక్విటీ షేర్లుగా మార్చడాన్ని పరిశీలించి ఆమోదించింది. ఇంతకుముందు, ఎవెక్సియా లైఫ్‌కేర్ లిమిటెడ్. ఇంగ్లాండ్ వేల్స్ కోసం రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌తో నమోదు చేయబడిన ఎవెక్సియా లైఫ్‌కేర్ లిమిటెడ్. అనే అనుబంధ కంపెనీని విలీనం చేసినట్లు ప్రకటించింది. ఇంగ్లాండ్ వేల్స్ కోసం రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ దీని కోసం సర్టిఫికేట్ ఆఫ్ ఇన్కార్పొరేషన్ జారీ చేసింది. ఎవెక్సియా లైఫ్‌కేర్ ఆఫ్రికాలో పాథాలజీ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి కొత్త అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది

# స్మార్ట్ టీవీల విపణిలోకి సెల్లెకార్ గ్యాడ్జెట్స్



**ఖైరాతాబాద్, సెప్టెంబర్24 నవభూమి ప్రతినిది-** సెల్లెకార్ గ్యాడ్జెట్స్ లిమిటెడ్ (ఎన్ ఎస్ ఇ సెల్లెకార్ ) పెద్ద పరిమాణంలో ఉన్న ప్రీమియం స్మార్ట్ టీవీలను విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. వినూత్న సాంకేతిక పరిష్కారాలలో ముందుంటున్న సెల్లెకార్, లగ్జరీ హోమ్ ఎంటర్టైన్మెంట్‌ను కొత్తగా నిర్వచించే తన ప్రీమియం స్మార్టీవీల శ్రేణినిత్వరలో ప్రారంభించనున్నందు కు ఆనందంతో ఉంది. మెట్రో నగరాల్లోని కస్టమర్ల అభిరుచులను దృష్టిలో పెట్టుకుని, ఈ కొత్త మోడళ్లను 75", 86", 98" పరిమాణాల్లో విడుదల చేయనుంది. ఇది సెల్లెకార్ సంస్థ తన అధిక-అవసర మార్కెట్‌లోకి అడుగు పెట్టడానికి తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయం. టియర్ 2 టియర్ 3 నగరాల్లో సక్సెస్ అయిన తరువాత, అధిక-స్థాయి స్మార్ట్ టీవీలపై విపరీతమైన డిమాండ్ రావడంతో ఈ ప్రీమియం స్మార్ట్ టీవీలను విడుదల చేయాలని సెల్లెకార్ నిర్ణయించింది. ఈ స్మార్ట్ టీవీలు ఆధునిక సాంకేతికతతో పాటు అద్భుతమైన శైలిని కలగలిపి, వినోదం అనుభవాన్ని కొత్తస్థాయికి తీసుకెళ్తాయి. ప్రతి మోడల్ మీ లివింగ్ రూమ్‌లో 4%ఖ% క్రిస్టల్ క్లియర్ పిక్చర్స్ అద్భుతమైన సౌండ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. సెల్లెకార్ గ్యాడ్జెట్స్ లిమిటెడ్, ప్రఖ్యాత రిటైల్ సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటు చేయడం ద్వారా ప్రధాన మెట్రో ప్రాంతాల్లో టెక్-సావీ కస్టమర్లకు ఈ ప్రీమియం స్మార్ట్ టీవీలను సులభంగా అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. సెల్లెకార్ గ్యాడ్జెట్స్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు మేనేజింగ్ డైరెక్టర్ రవి అగర్వాల్ మాట్లాడుతూ, "మేము ప్రీమియం స్మార్ట్ టీవీ మార్కెట్లో అడుగు పెట్టడం ద్వారా మా నాణ్యతకు వినూత్నతకు కట్టుబడి ఉన్నామని ప్రదర్శిస్తున్నాము. మా కస్టమర్లు టీవీ మాత్రమే కాదు,ఒకపూర్తిఅనుభవంకోరుకుంటున్నారు. మా కొత్త స్మార్ట్ టీవీల శ్రేణి ద్వారా, ఈ డిమాండ్లను తీర్చడమే కాకుండా, హోమ్ ఎంటర్టైన్మెంట్‌లో గుణాత్మక ప్రమాణాలను పెంచుతున్నాము" అని తెలిపారు. సెల్లెకార్ గ్యాడ్జెట్స్ లిమిటెడ్, అధునాతన డిజైన్ సాంకేతికతను కలగలిపి, తన ప్రీమియం స్మార్ట్ టీవీల శ్రేణిని విడుదల చేసి, ఎలక్ట్రానిక్స్,పరిశ్రమలోతనమార్కునునిలుపుకుంటోంది.

CELLECOR

# ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే కె.పి వివేకానంద్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24: (నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందను కలిసి వినప్రతాలు, ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్నమని, రానున్న రోజుల్లో కాలనీలలో పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు.


















# లక్నోలో జరిగిన 14వ ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్ ఇంటర్నేషనల్ రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్, విద్య, పర్యావరణ శాశ్వతత కోసం ప్రగతిశీల దృష్టి

■ **లక్నోలో జరిగిన 14వ ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్ ఇంటర్నేషనల్ రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్, విద్య పర్యావరణ శాశ్వతత కోసం ప్రగతిశీల దృష్టి**

**లక్నో, 24 సెప్టెంబర్ 2024:** లక్నోలో జరిగిన 14వ ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్ ఇంటర్నేషనల్ రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్‌లిలి గ్లోబల్ విద్యావేత్తలు, రాజకీయనాయకులు, పర్యావరణ కార్యకర్తలు సమావేశమై, కొత్త తరాలకు ఎదురయ్యే లిలివిద్యా పర్యావరణ భాధ్యతలలిలి గురించి చర్చలు జరిపారు. ఈ ప్రఖ్యాత సదస్సు పర్యావరణ శాశ్వతత విద్యా మార్పులు మన సమాజం కీలక బాధ్యతగా నిలవాలనే లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆలోచనాపరులను సమిష్టిగా చర్చలు నిర్వహించడానికి ఒక వేదికగా నిలిచింది.

తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్న కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు, లిలితెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్, పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి జాతీయ సలహాదారులు , %ు=ూహీూ% రాష్ట్ర సలహాదారు లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్సుఖ్ నగర్, హైదరాబాదు ఛైర్మన్‌గా ప్రసంగిస్తూ, నైపుణ్య ఆధారిత విద్య పర్యావరణ విద్యపై సమాజం భాధ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సదస్సు విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన ప్రస్తావించారు.

**సదస్సుకు హాజరైన ప్రముఖులు:**

– ఉత్తరప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ మనోజ్ కుమార్ సింగ్‌లి మాల్దీవుల మాజీ విద్యాశాఖ మంత్రి శ్రీ అబ్దుల్లా రషీద్ అహ్మద్‌లిలి
–ఉత్తరప్రదేశ్ గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ బ్రజేష్ పాఠక్‌లిలి
–NISA అధ్యక్షుడు శ్రీ కుల్భూషణ్ శర్మలిలి
–డాక్టర్ సునీతా గాంధీ విద్యా నాయకత్వ కాన్ఫరెన్స్ కన్వీనర్,
భారతి గాంధీ డైరెక్టర్

ఈ ప్రముఖులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విద్యావేత్తలతో కలిసి, లిలివిద్య పర్యావరణ శాశ్వతతలిలి అవసరాన్ని, భవిష్యత్ తరాలకు మన గ్రహాన్ని రక్షించడానికి అవసరమైన సమిష్టి చర్యల గురించి తమ అభిప్రాయాలు పంచుకున్నారు.

ప్రధాన చర్చలు:

**1. భవిష్యత్ సవాళ్ళను తీర్చడానికి విద్యలో మార్పులు:**

లిలినైపుణ్య ఆధారిత విద్యలిలి అవసరాన్ని ప్రధానంగా చర్చించారు. పాఠశాలల్లో విద్యార్థులకు లిలివాస్తవిక ప్రపంచ సవాళ్ళను పరిష్కరించగలలిలి నైపుణ్యాలు నేర్పించేందుకు ప్రాముఖ్యత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు, “భవిష్యత్తు విద్య మా పిల్లలకు కేవలం పాఠశాల పరిధిలోనే కాకుండా, ప్రపంచస్థాయి నాయకులుగా ఎదిగేందుకు అవసరమైన సాధనాలను అందించాలి” అని అన్నారు.

**2. పర్యావరణ విద్య శాశ్వత పద్ధతులు:**

మరో ముఖ్య అంశం లిలిసమాజం భాధ్యతలిలిఅంటే పాఠశాలలు, తల్లిదండ్రులు, సమాజం మొత్తం కలిసి లిలిపర్యావరణ విలువలులిలి పిల్లలకు నేర్పించడంలో కీలక పాత్ర పోషించాలి. తెలంగాణలో అమలవుతున్న లిలిసేంద్రియ వ్యవసాయంలిలి, కిచెన్ గార్డెన్స్, పాఠశాలల్లో లిలిపర్యావరణహిత ఆచారాలలిలి ప్రోత్సహణ వంటి కార్యక్రమాలను రెడ్డి గారు హైలైట్ చేశారు. “పర్యావరణ పరిరక్షణ పట్ల తమ బాధ్యత గురించి అవగాహన ఉన్న తరాలను పెంచుకోవాలి” అని ఆయన చెప్పారు.

**3. సంస్థాగత భాగస్వామ్యం:**

విద్యావేత్తలు, తల్లిదండ్రులు, రాజకీయనాయకులులిలి కలిసి పని చేయడం ద్వారా సవాళ్ళను ఎదుర్కోవడం సాధ్యమని పేర్కొన్నారు. సమగ్ర విద్యా వ్యవస్థ ద్వారా పిల్లలకు లిలిసామాజిక పర్యావరణ అవగాహనలిలి కలిగించే అవకాశం ఉందని గుర్తించారు.

**భవిష్యత్తు కోసం పిలుపు:**

సదస్సు లిలివిద్యా సంస్కరణలు పర్యావరణ శాశ్వతతలిలి మెల్లగా ఒకే దారిలో నడవాలి అనే అభిప్రాయంతో ముగిసింది. తెలంగాణ గ్రీన్ అంబాసిడర్‌గా కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి పాలనాధికారులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు కలిసి భవిష్యత్తులో పిల్లలకు పర్యావరణ భాధ్యతను కల్పించడం వారి సవాళ్లను పరిష్కరించడానికి వారికి శక్తినిచ్చే విద్యా మార్గాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

ఈ రౌండ్‌టేబుల్ సదస్సు విద్య పర్యావరణ పరిరక్షణ అనే కీలక అంశాలపై చర్చలు జరిపి, లిలివిద్యా వ్యవస్థలు భవిష్యత్తులిలి కోసం సిద్ధంగా ఉండేలా శాశ్వత పద్ధతులులిలి ప్రతి దినచర్యలో భాగం అయ్యేలా చేయడ






























## భారతదేశంలో గ్రీన్ నెట్ జీరో బిల్డింగ్ మూవ్‌మెంట్‌ను నడపడానికి గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌తో ఒప్పందం

**హైదరాబాద్-నవభూమి:** భారతదేశంలో గ్రీన్ నెట్ జీరో బిల్డింగ్ మూవ్‌మెంట్‌ను నడపడానికి గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ తో ఒప్పందం చేసుకున్నకాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా వారి బలాలు వనరులను ఉపయోగించుకోవడం ద్వారా, ఐజిబిసి క్రెడాయ్ భారతదేశం అంతటా గ్రీన్ బిల్డింగ్ పద్ధతులను అవలంబించడం అమలు చేయడంపై గణనీయమైన ప్రభావం చూపుతాయి, ఇది మరింత స్థిరమైన వాతావరణాలకు దారి తీస్తుంది. సీఐఐ ఐజిబిసి , గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్ సంబంధిత సేవల కోసం భారతదేశం ప్రధాన సంస్థ, కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) స్థిరమైన అభివృద్ధిపై సహకరించడానికి కలిసి పనిచేయడానికి అవగాహన ఒప్పందంపై మళ్లీ సంతకం చేశాయి. బిల్డర్లు రియల్ ఎస్టేట్ డెవలపర్‌లను ప్రోత్సహించే ప్రాజెక్ట్‌లు గ్రీన్ టెక్నాలజీలను అవలంబిస్తాయి.

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో క్రెడాయ్ నాట్కాన్ 2024లో 23 సెప్టెంబర్ 2024న జరిగిన వేడుకలో అవగాహన ఒప్పందంపై సంతకం చేయబడింది. ఎంఓయు పై సిఐఐ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నేషనల్ వైస్ చైర్మన్ సి శేఖర్ రెడ్డి కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) అధ్యక్షుడు బొమన్ ఆర్ ఇరానీ సంతకాలు చేశారు. ఈ సంతకంలో ఆసియా పసిఫిక్ నెట్‌వర్క్-వరల్డ్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ చైర్ అయిన శ్రీ.. జెఫ్ వోట్‌మాన్ జిబిసి ఆస్ట్రేలియా సహకార మెంబర్‌షిప్ హెడ్‌బీ శ్రీ. శేఖర్ %+%. పటేల్, ప్రెసిడెంట్ ఎలెక్ట్, క్రెడాయ్‌బీ శ్రీ. హిమాన్షు షా, డైరెక్టర్, ఐజిబిసిబీ శ్రీ సందీప్ వుల్లికంటి, సీనియర్ కౌన్సెలర్, ఐజిబిసి. ఎంఒయుపై సంతకం చేసిన సందర్భంగా సిఐఐ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నేషనల్ వైస్ చైర్మన్ సి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "క్రెడాయ్‌తో అవగాహన ఒప్పందం ఒక ముఖ్యమైన ఘట్టం, ఈ భాగస్వామ్యం భారతదేశం ప్రపంచ నాయకులలో ఒకటిగా మారడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. 2025 నాటికి స్థిరమైన నిర్మిత వాతావరణంలో. గ్రీన్ నెట్ జీరో కాన్సెప్ట్‌లపై అవగాహన పెంచడానికి వారి రాబోయే ప్రాజెక్ట్‌ల కోసం తగిన ఐజిబిసి గ్రీన్ నెట్ జీరో రేటింగ్ సిస్టమ్‌లను అనుసరించడానికి మేము భారతదేశం అంతటా క్రెడాయ్ సభ్యులతో కలిసి పని చేస్తాము.




## వార్త సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం

- ముఖ్య అతిథిగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి హాజరు
- బి శ్రవణ్ కుమార్, భానుప్రసాద్ సింగీతం ఆధ్వర్యంలో వినతి

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి :** హైదరాబాద్‌లోని వివిధ వార్తా సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిస్టులు, స్కానింగ్ ఆపరేటర్లు, లైబ్రేరియన్లు టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులుగా ఆర్టిస్టులు, స్కానింగ్ ఆపరేటర్లు, లైబ్రేరియన్లందరికీ అర్హులైన అన్ని సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు విరాహత్ అలీ టీయూడబ్ల్యూజే మాజీ అధ్యక్షుడు టి.కోటిరెడ్డిలు మాట్లాడుతూ..ఆర్టిస్టులు, లైబ్రేరియన్లు, స్కానింగ్ ఆపరేటర్లు అందరూ న్యూస్‌రూమ్‌లలో అంతర్భాగమని, వార్తాపత్రికల తయారీలో కీలకపాత్ర పోషిస్తున్నారని పోరాటానికి మద్దతు తెలిపారు. అనంతరంసమావేశంలో ఆర్టిస్టులు, స్కానింగ్ ఆపరేటర్లు, లైబ్రేరియన్లకు హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి కి బి శ్రవణ్ కుమార్, భాను ప్రసాద్ సింగీతం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా నగరంలోని వివిధ వార్తాపత్రికలలో పనిచేస్తున్న ఉద్యోగులు వార్తాపత్రికల ప్రచురణలో తమ పాత్రల ప్రాముఖ్యతను అకాడమీ చైర్మన్ కు వివరించారు. వర్కింగ్ జర్నలిస్టులతో సమానంగా సంక్షేమ పథకాలు ప్రయోజనాల రూపంలో తమ సహకారాన్ని గుర్తించాలని కోరారు.







## మా ఎమ్మెల్యేలకు కండువా కప్పిన వెధవ ఎవడు?

- 10 మంది ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్ అయింది
- సీఎం కుర్చీ కింద నల్గొండ బాంబు, ఖమ్మం బాంబు
- చిట్టి నాయుడు.. ఏడుగురు అన్నదమ్ములు.. అంటూ ఎద్దేవా
- సన్నాసి, వెధవ, దౌర్భాగ్యుడు అంటూ కేటీఆర్ తిట్ల పురాణం

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** మా ఎమ్మెల్యేలకు కండువా కప్పిన వెధవ ఎవడు అంటూ కేటీఆర్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మా ఎమ్మెల్యేల ఇంటింటికి వెళ్లి కాళ్లు మొక్కిన సన్నాసి.. వెధవ.. దౌర్భాగ్యుడు.. ఎవడు అంటూ పరోక్షంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తిట్ల దండకం అందుకున్నాడు. చిట్టి నాయుడు, ఏడుగురు అన్నదమ్ములు దోచుకుంటున్నారని, తిరుపతి రెడ్డి అయ్యప్ప సొసైటీ మీద పడ్డడు, కొండల్ రెడ్డి కొండలు, గుట్టల మీద పడ్డడు, జగదీశ్ రెడ్డి వెయ్యి కోట్లు పెట్టుబడి పెడుతడట అంటూ కేటీఆర్ ఆరోపణలు గుప్పించాడు. మంగళవారం తెలంగాణ భవన్ లో జరిగిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్ పై వ్యాఖ్యలు చేశారు.

రైతు భీమాకే దిక్కులేకపోతే రైతు భరోసా ఇస్తానని మభ్యపెడుతున్నాడని, ముఖ్యమంత్రి కుర్చీకే భరోసా లేదని, ఆయన కుర్చీ కింద నల్గొండ బాంబు, ఖమ్మం బాంబు ఉందని వ్యాఖ్యానించాడు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ మొన్ననే జంప్ కొట్టిండని, మనం మనోడు కాదంటున్నమని వాళ్లు కూడా మావోడు కాదంటున్నరని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్ అయిందని వ్యంగ్యాస్త్రం విసిరారు. మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివిగా మాట్లాడుతున్నాడని మీ పార్టీ ఎమ్మెల్యేలు కొట్లాడుకుంటే మాకేం సంబంధం అని వ్యాఖ్యానించాడని, చిట్టి నాయుడు మాత్రం మా ఎమ్మెల్యే వెళ్లి బుద్ధి చెప్పాడని అంటున్నాడని పరోక్షంగా సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ అన్నాడు. అయ్యప్ప సొసైటీలో తిరుపతి రెడ్డి టాక్స్ వేస్తున్నాడని, 500 గజాల లోపు భవనానికి రూ.10 లక్షలు, 2000 గజాల లోపు బిల్డింగుకు రూ.18 లక్షలు వసూలు చేస్తున్నడని మీ ఎమ్మెల్యే గాంధే స్వయంగా నాతో చెప్పిండని కార్యకర్తలతో కేటీఆర్ అన్నారు. చిట్టి నాయుడు, ఏడుగురు అన్నదమ్ముల కథ అంటూ కొండల్ రెడ్డి కొండలు గుట్టల మీద పడ్డడని, తిరుపతిరెడ్డి అయ్యప్ప సోసైటీ మీద పడ్డడని, జగదీశ్ రెడ్డి వెయ్యి కోట్లు పెట్టుబడి పెడతడంట అంటూ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు.

